ప్రజాశక్తి

గురువారం 16 జనవరి 2025 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

నెత్తురోడిన బరులు!

- యథేచ్ఛగా కోడిపందేలు, జూద శిబిరాలు
- మూడు రోజుల్లో రూ.300 కోట్లకుపైగా పందేలు
- శిబిరాల వద్దే బెల్ట్ షాపులు
- విచ్చలవిడిగా మద్యం విక్రయాలు





ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

సంక్రాంతి పండుగ సంప్రదాయం ముసుగులో కోడి పందేలు, జూద శిబిరాలను నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు చేసిన హెచ్చరికలు నీటిమూటలయ్యాయి. పోలీసులు చేతులెత్తేడయంతో మూడు రోజులపాటు వికృత క్రీడలు పెద్దఎత్తున సాగాయి. ఒక్కో మండలంలో రెండు నుంచి నాలుగు చొప్పున జిల్లావ్యాప్తగా మొత్తం 55 ప్రాంతాల్లో కోడి పందేలబరులు, పేకాట కోత ముక్క శిబిరాలు ఏర్పాటు చేశారు. రూ.300 కోట్లకుపైగా చేతులు మారాయి. ఆయా ప్రాంతాల్లో సినిమా థియేటర్‌లో వసూలు చేసిన విధంగా వాహనాలకు పార్కింగ్ ఫీజులు వసూలు చేశారు. తెరవెనుక నుంచి ఆశీస్సులు అందించిన కొందరు ప్రధాన రాజకీయ పార్టీల నేతలు ఈ పందేలు, జూదశాలలు నిర్వహణకు, బెల్ట్‌షాపుల విక్రయాల్లో తమ వాటాగా రూ.15 కోట్లకుపైగా అర్జించారనే ఆరోపణలు వినవస్తున్నాయి. పెద్దఎత్తున వికృత క్రీడల్లో నగదు చేతులు మారడంతో ప్రధాన బ్యాంకుల ఏటిఎంలలో నగదు నిల్వలు ఖాళీ అయ్యాయి. ఇదే సమయంలో పేమెంట్ యాప్‌లు పనిచేయక పలవురు అవస్థలు పడ్డారు. కోడిపందేల బరులు, పేకాట శిబిరాల వద్ద నిర్వాహకులు బెల్ట్‌షాపుల్లో భారీగా మద్యం విక్రయించారు.

జిల్లావ్యాప్తంగా ఎక్కడికక్కడ మూడు రోజులు కోడి పందేలబరులు, జూద శిబిరాలు



నందిగామలో పొట్టేళ్ల పోటీలు

కిక్కిరిసి పోయాయి. కోళ్లకు కత్తులు కట్టి ఎక్కడికక్కడ పందేలకు బరిలో వదిలారు. పేకాట కోత ముక్కతోపాటు ఇతర జూద క్రీడలు ఒక్కో చోట ఒక్కో పద్ధతిలో నిర్వహించారు. శిబిరాల నిర్వాహకులకు భారీగా కాసులు రాల్చాయి. శిబిరాలు ముగించిన నిర్వాహకులు మిగులు ఆదాయాన్ని లెక్కించి వాటాలు పంచుకునే ప్రక్రియలో బిజీగా ఉన్నారు. ఈఏడాది గన్నవరం మండలం సూరంపల్లిలో అత్యధికంగా ఒక్కో కోడి పందెం రూ.3 కోట్ల నుంచి రూ.5 కోట్లకు వేశారు. బాపులపాడు మండలం అంపాపురం, రెవెన్యూ కేంద్రమైన గుడివాడ పట్టణంలోని గౌతమ్ కాన్సెప్ట్ స్కూల్, మార్కెట్ యార్డు, కంకిపాడు మండలం ఈడుపుగల్లు ప్రాంతాల్లో ఒక్కో కోడి పందెం రూ.3 లక్షల

(మిగతా 2లో)

ఎస్ఐపై పందెంరాయుళ్ల దాడి

విజయవాడ రూరల్ : కోడిపందాల బరుల వద్ద ఎస్ఐపై పందేల నిర్వాహకులు చేయి చేసుకున్నారు. విజయవాడ రూరల్ మండలం పాములు కాల్వ సమీపంలో నిర్వహిస్తున్న కోడిపందాల బరులలో సమయం దాటిపోయిదని కంట్రోల్ చేసేందుకు వెళ్లిన విజయవాడ వన్‌టౌన్ ఎస్ఐ హరి ప్రసాద్, ఇతర పోలీసు స్బిబందిపై దాడికి పాల్పడ్డారు. సమయం దాటిపోయినా నిర్వాహకులు అల్లరి మూకలతో పోలీసులపైకి వచ్చి దాడికి పాల్పడ్డారు.





ఎస్ఐపై దాడి చేస్తున్న నిర్వాహకులు

బరిలో నిర్వాహకుల హల్‌చల్

- వీక్షకులపై దాడులు
- పలువురికి గాయాలు
- దాడిపై స్పందించని పోలీసులు

ప్రజాశక్తి - కంచికచర్ల : సంక్రాంతి సంబరాల పేరుతో కంచికచర్ల మండలం గండేపల్లిలో కోడి పందేలు, పేకాట, మద్యం అమ్మకాలు మూడురోజులపాటు యథేచ్ఛగా సాగాయి. అధికార పార్టీ బడానేతల అండతో చోట నాయకులే కోడి పందేలు నిర్వాహకులుగా ఉండడంతో బరులవద్ద పెద్దఎత్తున హల్‌చల్ చేశారు. ఈనెల 13 నుండి 15వ తేదీ వరకు కోళ్లకు కత్తులు కట్టి లక్షలాది రూపాయల పందేలతో బరులు నిర్వహింటారు. బరుల వద్దనే పేకాట, లోనాబైటా, మూడుముక్కలాట లాంటి 20 జూద క్రీడల శిబిరాలు నిర్వహించారు. పండుగ సరదాలో భాగంగా బరుల వద్దకు వచ్చిన పందెం రాయుళ్లు, జూదరులను మాయచేసి నిర్వాహకులు లక్షలాది రూపాయలు వెనకేసుకున్నారని కొందరు చెబుతున్నారు. గండేపల్లి బరి వద్దనే మాడు రోజుల్లో కోటి రూపాయలకుపైగా చేతులు మారినట్లు సమాచారం. గండేపల్లి వద్ద అధికార పార్టీ చోటా నాయకులు ఏర్పాటు చేసిన కోడి పందేల బరి వద్ద నిర్వాహకుల హల్‌చల్ చేశారు. వారి దందాకు అద్దూ అదుపూ లేకుండా పోయింది. బరి వద్ద వీక్షిస్తున్న వారిని ఓ నిర్వాహకుడు చెర్నాకాలతో పశువులను బాదినట్లు బాదటం పలు విమర్శలకు దారి తీసింది. ఈనెల 14న గండేపల్లి బరి వద్ద పందేలు వీక్షిస్తున్న వీరులపాడు మండలం జుజ్జూరు గ్రామానికి చెందిన పలువురు యువకులను అడ్డంగా ఉన్నారని బరి నిర్వాహకుడు చెర్నాకోలతో విచక్షణారహితంగా

(మిగతా 2లో)

కోలాహలంగా సాంప్రదాయ క్రీడా సంబరాలు

- చెడు సంస్కృతికి భిన్నంగా ఆటలు, ముగ్గుల పోటీలు
- ఆదర్శంగా నిలిచిన ప్రజా సంఘాలు
- వేలాది మంది హాజరు
- వందలాది మందికి బహుమతులు

విజయవాడ వన్‌టౌన్లో ముగ్గుల పోటీలు



సంక్రాంతి సందర్భంగా ప్రజా సంఘాల ఆధ్వర్యాన ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో వివిధ రకాల ఆటలు పోటీలు నిర్వహించారు. డివైఎఫ్ఐ, సిఐటియు, ఐద్వా, ఎస్ఎఫ్ఐ, కెవిపిఎస్, పౌరసంక్షేమ సంఘం, పిఎన్ఎం తదితర ప్రజా సంఘాల నేతృత్వంలో ఉత్సాహంగా ముగ్గులు పోటీలు, మ్యూజికల్ చైర్స్, లెమన్ స్పూన్, తాడాట, షటిల్, సైకిల్ స్లో, కుండ కొట్టుట, బకెట్లో బాల్, ఆటా పాటా తదితర పోటీలు నిర్వహించారు. వీటిని వేలాది మంది తిలకించారు. చెడు సంస్కృతివైపు యువతీ యువకులు, విద్యార్థులు, పిల్లలు, మహిళలు మళ్లకుండా సాంప్రదాయ క్రీడలు నిర్వహించి ఆదర్శంగా నిలించారు. ఓవైపు రెండు జిల్లాల్లో యథేచ్ఛగా కోడిపందేలు, ఇతర జూద క్రీడలు సాగి కోట్లా రూపాయల మేర చేతులు మారగా, మరోవైపు యువతీ యువకులో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు, వారిలో ఐక్యతను పెంపొందించేందుకు ప్రజా సంఘాలు ఆటలు పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహించి అందరి అభినందనలు అందుకున్నాయి. పండుగలు ప్రజల మధ్య స్నేహభావాన్ని, ఐక్యతను పెంపొందిస్తాయని ఈ సందర్భంగా మాట్లాడిన నేతలు తెలిపారు. కోడిపందాలు, జూదాలను ప్రోత్సహిస్తూ సమాజంలో చెడు వ్యసనాలను పెంపొందించే వారి పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని వారు విజ్ఞప్తి చేశారు. అనంతరం పోటీల్లో విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు. ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడలోని మూడు నియోజకవర్గాలనూ పోటీలు జరిగాయి. సెంట్రల్‌లో 13 డివిజన్ల పరిధిలోని 32 కేంద్రాల్లో 19 రకాల ఆటలు పోటీలు జరిగాయి. 2 వేల మందికిపైగా క్రీడాకారులు పాల్గొన్నారు. ఐదు వేల మందికి పైగా తిలకించారు. 500మందికిపైగా విజేతలకు బహుమతులను అందజేశారు. విజయవాడ తూర్పులోని కృష్ణలంక 22వ డివిజన్, 21, 17, 18, 15, 9, 7, 5 డివిజన్లలో పోటీలను నిర్వహించారు. అలాగే విజయవాడ పశ్చిమలోని 43, 44, 49, 50 51 52 55 డివిజన్లో ఆటల పోటీలు నిర్వహించారు. జగ్గయ్యపేట మండలం షేర్ మహమ్మద్ పేట, మండల కేంద్రమైన వత్సవాయి, తిరువూరు సుందరయ్య కాలనీ, తిరువూరు మండలం రోలుపడి శివారు సూరవరం, నందిగామ మండలం మునగచర్లలో ఉత్సాహంగా క్రీడా పోటీలు నిర్వహించారు. అలాగే కృష్ణాజిల్లా మొవ్వ మండలం చినముత్తేవి, కంకిపాడు మండలం గొడవర్రు, మచిలీపట్నంలోని నారాయణపురం, మండల కేంద్రమైన బంటుమిల్లి గంగానమ్మ గుడి, గన్నవరం మండలం ముస్తాబాద్ దళితవాడ, పెనమలూరు మండలం యనమలకుదురు, తాడిగడప డొంక రోడ్డులోని మహాత్మా గాంధీ కాలనీ, ఇందిరానగర్ రావి చెట్టు సెంటర్ తదితర ప్రాంతాల్లో వివిధ రకాలు ఆటల పోటీలను ఘనంగ నిర్వహించారు.

(పూర్తి వివరాలు లోపలి పేజీల్లో)



విజయవాడ సింగ్‌నగర్లో బహుమతులు అందిస్తున్న బాబూరావు, సంపర శ్రీనివాసరావు తదితరులు



కంకిపాడు మండలం గొడవర్రులో ముగ్గుల పోటీలు



జగ్గయ్యపేటలో బహుమతులు అందిస్తున్న డి.వి.కృష్ణ

విజయవాడ కృష్ణలంకలో స్లో సైక్లింగ్ పోటీలు






బైబై.. సంక్రాంతి...

తిరుగు ప్రయాణాలు ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ : సంక్రాంతి సెలవులను ముగించుకుని లక్షలాది మంది తిరుగు ప్రయాణాలను ప్రారంభించారు. ఈనెల 10వ తేదీ నుండి హైదరాబాద్ తదితర తెలంగాణా ప్రాంతాల్లో స్థిరపడిన ఆంధ్రా వారు సంక్రాంతి పండుగలను తమ తమ స్వగ్రామాల్లో జరుపుకునేందుకు ప్రయాణాలు సాగించారు. శని, ఆదివారాలు సెలవులు రావడంతోపాటు సోమవారం నుండి సంక్రాంతి సెలవులు కూడా కలిసి రావడంతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి పండుగ జరుపుకునేందుకు ఆంధ్రా ప్రాంతానికి తరలివచ్చారు. ఈ నేపథ్యంలో బుధవారంతో సెలవులు ముగియడంతో తిరుగు ప్రయాణాలు సాగిస్తున్నారు. లక్షలాది మంది తమ సొంతవాహనాల్లో వెళ్లడంతోపాటు ఆర్‌టిసి, ప్రైవేటు ట్రావెల్స్ బస్సుల్లో తిరుగుముఖం పట్టారు. దీంతో విజయవాడ ఆర్‌టిసి బస్టాండ్ కిటకిటలాడుతోంది. జాతీయ రహదారులపై కార్లు రయ్ రయ్ మంటూ దూసుకుపోతున్నాయి.

పొనుగుపాడు బాధితులకు ఉప్పులేటి పరామర్శ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండలం పొనుగుపాడు గ్రామంలో గత శనివారం దాదాపు 300 మంది పోలీసులు అప్రజాస్వామ్యంగా మాలలను భయబ్రాంతులకు గురిచేయడాన్ని అఖిల భారత మాల సంఘాల జెఎసి ఛైర్మన్ డాక్టర్ ఉప్పులేటి దేవి ప్రసాద్ ఖండించారు. బాధితులను ఆయన పరామర్శించి ధైర్యం చెప్పారు. అధికారులు గ్రామంలోని ఆర్‌సిఎం చర్చి గోడను కూల్చి రోడ్డు వేయడమే కాకుండా అక్కడ పోలీసు పికెట్ ఏర్పాటు చేశారని దేవిప్రసాద్ తెలిపారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై తగిన చర్యలు తీసుకొనేలా బాధితుల తరపున హైకోర్టుకు వెళతామని తెలిపారు. మళ్లీ అక్కడే గోడ నిర్మించి తీరుతామన్నారు. ఈ కార్యక్రమంలో జెఎసి వైస్ ఛైర్మన్ గుర్రం రామారావు, జెఎసి నాయకులు పిల్లి రాజు, రాష్ట్ర అధ్యక్షులు గోదా జాన్ పాల్, కన్వీనర్ నల్లపు నీలంబరం, డేవిడ్ విలిమ్స్, దార దుర్గా ప్రసాద్, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



బాధితులను పరామర్శిస్తున్న ఉప్పులేటి దేవి ప్రసాద్

చేతులు మారిన రూ.200 కోట్లు ?

ప్రజాశక్తి - గన్నవరం : సంక్రాంతి పేరుతో గన్నవరం నియోజకవర్గంలోని గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు, విజయవాడ రూరల్ మండలాల్లోని వివిధ గ్రామాల్లో భారీగా కోడి పందేలు, పేకాట శిబిరాలు నిర్వహించారు. ఈ శిబిరాల్లో 200 కోట్ల రూపాయలు చేతులు మారాయి. పోలీసులు అటు వైపు కన్నెత్తి చూడలేదు. ముఖ్యంగా అంపాపురం, రామవరప్పాడు, ఎనికేపాడు గ్రామాల్లో జూదగాళ్లు, పందాల రాయుళ్ల మూడు రోజుల పాటు జోరుగా కోడి పందాలు, పెద్దఎత్తున పేకాట, కోత ముక్క, పెద్దబజార్ వంటి జూదాలు నిర్వహించారు. వేల సంఖ్యలో జూదరులు పాల్గొని బెట్టింగ్లు కాశారు. కోడి పుంజులకు కత్తులు కట్టి పందేలు వేయడంతో నేల నెత్తురోడింది. సంక్రాతి పండుగ మూడు రోజుల్లో సుమారు 200 కోట్లు చేతులు మారాయని జూదరులు తెలిపారు. హైదరాబాద్, గోవా, బెంగళూరు ప్రాంతాల నుంచి వచ్చిన వారు, జూదం బరుల నిర్వాహకులు జూదంలో చెయ్యి తిరిగిన పనివారిని రంగంలోకి దింపి జనం డబ్బులను లూఠీ చేశారని విమర్శ ఉంది. కొందరు మోసగాళ్లు కోతముక్క పేరుతో అమాయకుల నుండి డబ్బులు కొట్టేశారని చెబుతున్నారు. సొమ్ము పోగొట్టుకున్న వారంతా బాధగా ఇళ్లకు వెళ్లారు. జూదం నిర్వాహకులు జామకాయలు అమ్ముకునే వాడి నుంచి సోడాలు అమ్మేవాడు, బిర్యానీ, మద్యం అమ్మే వాళ్లతోపాటు పేకాట, కోడిపందేలు, గుండాట వంటి ఆటలు పెట్టినందుకు రూ.5 వేల నుంచి రూ.5 లక్షలు వరకు ఆట స్థాయిని బట్టి వేలం పెట్టి వసూలు చేశారని, ఆసొమ్మే రూ.10 కోట్ల వరకు ఉంటుందని జూదరులు బహిరంగంగా చెబుతున్నారు. కారుకు 200 రూపాయలు, బైకుకు రూ.50 వసూలు చేశారంటే దోపిడీ ఏవిధంగా సాగిందో తెలుస్తోంది. తిలాపాపం తలా పిడికెడు అన్నట్లు పోగేసిన సొమ్ములో.. సహకరించిన వారికి తలాకాస్తా పంచారని చెబుతున్నారు. ఈసారి పేకాట కోసు నిర్వాహకులు జేబులు నింపుకున్నారని చెబుతున్నారు. రామవరప్పాడు పేకాట శిబిరంలో వివాదం గొడవకు దారితీసింది. ఇక్కడ జూదరులు గొడవలు పడ్డారు. కొద్దిసేపు అనంతరం నిర్వాహకులు నివారించారు.



ఏరులై పారిన మద్యం

కోడి పందేల శిబిరాల వద్ద మద్యం పాయింట్లు ఏర్పాటు చేశారు. పందేలు, కోతముక్కల్లో పాల్గొన్న వారిలో అధిక శాతం మంది మద్యం తాగి చిందులు వేశారు. వైన్‌షాపుల నుండి భారీగా మద్యాన్ని తీసుకెళ్లి బెల్టు షాపులు పెట్టి మరీ విక్రయించారు. మూడు రోజుల్లో రూ.5 లక్షల రూపాయల నుండి రూ.10 లక్షల వరకు మద్యం విక్రయాలు జరిగినట్లు చెబుతున్నారు. కోడిపెందేలు, పేకాటలో గెలుపొందిన వారంతా స్నేహితులతో కలిసి మందుకొట్టి హడావుడి చేశారు. బిర్యానీ పాయింట్లు కూడా పెట్టడంతో మందు బాబులకు అనుకూలంగా మారింది. పందేల శిబిరాలు ఈసారి మద్యం షాపుల నిర్వాహకులకు కలిసొచ్చినట్లయింది. అక్కడ బెల్టు షాపులు పెట్టి లక్షల్లో మద్యం విక్రయాలు చేశారని చెబుతున్నారు.



పత్తాలేని పోలీసులు


జూదం, కోడిపందేలు పెద్దఎత్తున సాగినా పోలీసులు పత్తాలేరు. ప్రేక్షక పాత్రపోషించారు. రాజకీయ నేతల వత్తిడితో జూద కేంద్రాలవైపు కన్నెత్తి కూడా చూడలేదు. రెండు రోజుల ముందు దాడులు చేసి టెంట్లు పీకేసిన పోలీసులు ఆ తర్వాత కనిపించలేదు. ప్రభుత్వం నుంచి వచ్చిన మౌఖిక ఆదేశాలు కూడా పోలీసుల చేతులను కట్టిపడేశాయని అంటున్నారు. విచిత్రం ఏమంటే మూడు రోజులపాటు పోలీసు అధికారులు ఫోను నెంబర్లు పనిచేయలేదు. దీంతో పోలీసులు ఇటువైపు రారనీ, జూదరులు భయపడకుండా ఆడుకోవాలని మైకుల్లో పందేల నిర్వాహకులు ప్రచారం కూడా చేశారు. ఈ నేపథ్యంలో పైనుంచి కింద వరకు భారీ ఎత్తున సొమ్ము చేతులు మారిందని అంటున్నారు.

త్రిపురనేని వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలి

ప్రజాశక్తి - విజయవాడ : సమాజాన్ని తప్పుతోవ పట్టించే మూఢ విశ్వాసాల నుండి ప్రజలను మేల్కొలిపి మెరుగైన మార్గం వైపు మళ్లించడమే హేతువాద ఉద్యమ లక్ష్యమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య అన్నారు. ప్రముఖ హేతువాద రచయిత, అమరులు త్రిపురనేని రామస్వామి 138వ జయంతి (జనవరి 15), 82వ వర్ధంతి (జనవరి 16) సందర్భంగా అభ్యుదయ రచయితల సంఘం, త్రిపురనేని స్మారక కమిటీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక తుమ్మలపల్లి కళాక్షేత్రం ఆవరణలో ఉన్న విగ్రహం వద్ద స్మారక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరయ్య మాట్లాడుతూ ప్రశ్నిస్తున్న హేతువాదులపై అక్రమ నిర్బంధాలు, భౌతిక దాడులు జరగడం బాధాకరమన్నారు. హైదరాబాదు పుస్తక మహోత్సవంలో రచయిత వేణుగోపాల్‌పై దాడులకు పాల్పడ్డారని గుర్తు చేశారు. నిజాలు నిర్భయంగా మాట్లాడటం, ప్రచారం చేయడమే నేరమైతే లేనిదాన్ని ఉన్నట్టు లబద్ధాలను నిజం చేయాలని చూస్తూ తప్పుడు ప్రచారం చేయడం పెద్ద సామాజిక నేరం అవుతుందని అన్నారు. త్రిపురనేని తన జీవితంలో అనేక ఆటుపోట్లను ఎదురొడ్డి నిలబడ్డారని గుర్తుచేశారు. అరసం కార్యదర్శి మోతుకూరి అరుణకుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో త్రిపురనేని వారసుడు హితేష్, త్రిపురనేని కుటుంబ సభ్యులు పొట్లూరి పూర్ణేందు మౌళి, ఎపి ప్రజానాట్యమండలి రాష్ట్ర కోశాధికారి ఆర్ పిచ్చయ్య, నాస్తిక సమాజం కార్యదర్శి కే కోటేశ్వరరావు, సర్వారెడ్డి తదితరులు పాల్గొన్నారు. తొలుత కవిరాజు సాహిత్యం నుండి సేకరించిన కవితా సంకలనం దూర్త మానవ పుస్తకాన్ని విడుదల చేశారు.

ముగిసిన వార్షిక సువార్త పండుగలు

ప్రజాశక్తి - విజయవాడ : ముత్యాలంపాడు అంబేద్కర్ కాలనీలో రెవరెండ్ పి.ప్రకాశం స్థాపించిన బేతెస్థ ప్రార్థన మందిరం వారి ఆధ్వర్యాన గత నాలుగు రోజులుగా 45వ వార్షిక సువార్త పండుగలు ఘనంగా జరిగాయి సభలకు వర్తమానికులు రెవరెండ్ ప్రశాంత్ జోషి, బ్రదర్ జ.ధనుంజయ శాస్త్రి, పాస్టర్ ఆర్.జోసఫ్ ప్రసంగించారు ఈ కార్యక్రమంలో విద్యాసాగర్ సోదరుడు విక్టర్ రూపొందించిన ఆల్బమ్‌ను అమ్మగారైన సంపూర్ణమ్మ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరి రెవ.విద్యాసాగర్, సంఘ పెద్దలు, యువతీ యువకులు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



'బరి'తెగించేశారు

ప్రజాశక్తి - కంకిపాడు : కంకిపాడు మండలంలో 'బరి'తెగించేశారు. పగల్బాలు పలికిన పోలీస్ యంత్రాంగం పడకేశారు. కంకిపాడు ప్రాంతంలో అధికార పార్టీ వారు ఏర్పాటు చేసిన జూద శిబిరంలో దొంగ పందేలు, దొంగ పేకాట్లతో గొడవలు చోటుచేసుకున్నాయి. తలలు పగిలేలా కొట్టుకున్నా తమకు సంబంధం లేదనట్లు పోలీసులు వ్యవహరించారు. అంతా తమ ఇష్టం అన్నట్లు కోడిపందేలు, జూద క్రీడల నిర్వాహకులు వ్యవహరించారు. "దోపిడీ కోసమే జూదం పెట్టాం... మమ్ములను ఎవరూ ఏమీ చేయలేరు" అన్నట్లుగా కొందరు అధికార పార్టీ నాయకులు వ్యవహరించారు. కంకిపాడు, ఉప్పులూరు.. బరి లో అధికార పార్టీ నాయకుల దోపిడీకి అంతే లేకుండా పోయింది. ఫ్లడ్‌లైట్ల వెలుతురులో పందేలు సాగాయి. రికార్డులు బ్రేక్ చేస్తూ 24 గంటలూ పేకాట శిబిరాలు సాగాయి.

మొదటిపేజీ తరువాయి

నెత్తురోడిన బరులు

నుండి రూ.5 లక్షలకు వేశారు. మూడు రోజుల్లో ఆయా ప్రాంతాల్లో రూ.20 కోట్లకుపైగా చేతులు మారాయి. కంకిపాడు మండలం కంకిపాడు టెక్నోస్కూల్, ఈడుపుగల్లు, ఉప్పులూరు, గొడవర్రు, పెనమలూరు మండలం తాడిగడప పట్టణం, యనమలకుదురు, పోరంకి, కానూరు మురళీనగర్, పెదపులిపాక కోడి పందేలు జోరుగా సాగాయి. మందుబాబుల సౌకర్యార్థం బెల్ట్‌షాపుల ద్వారా మద్యం విక్రయాలు చేశారు. మండల కేంద్రమైన ఉంగుటూరులో ఒక్కో పందెం రూ.2 లక్షలు, బాపులపాడు మండలం అంపాపురంలో రూ.3.50 లక్షల వరకు పందేలు జరిగాయి. కోడూరు స్వతంత్రపురంలో టిడిపి, జనసేన పార్టీల మండల స్థాయి నేతల కనుసన్నల్లో రెండు బరులు పోటాపోటీగా సాగాయి. విశ్వనాథపాలెం, మందపాకలలోనూ పందేలు సాగాయి. మచిలీపట్నం కృష్ణా వర్సిటీ రోడ్డు, రుద్రవరం, మేకవానిపాలెంలో మూడు చోట్ల, గూడూరు - పెడన రోడ్డు మామిడితోటలో పందేలు వేశారు. నందివాడ మండలంలో నందివాడ, పోలుకొండ, గండేపూడి, పుట్టగుంట, పామర్రు రోడ్డులో అడ్డాడ, పెదపారుపూడి మండలం పెదపారుపూడి, యలమర్రు, పామర్రు నియోజకవర్గంలోని పామర్రు, కూచిపూడి, పెడసనగల్లు, డోకిపర్రుల్లో, పెడన మండలంలో మూడు ప్రాంతాల్లో, గుడ్లవల్లేరు మండలం గుడ్లవల్లేరు, వేమవరం, ఘంటసాల మండలం కొడాలి, లంకపల్లిల్లోనూ మూడు రోజులు కోడి పందేలు, జూద శిబిరాలు సాగాయి. జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లోనూ ఒకటి నుంచి నాలుగు వరకు కోడి పందేల బరులు, పేకాట శిబిరాలు నిర్వహించారు.

ఎటిఎంలలో నగదు కొరత

కోడి పందేలు, జూదాలకు, మద్యం కొనుగోలుకు అవసరమైన నగదు కోసం ఎటిఎంలను పెద్దఎత్తున ఉపయోగించుకున్నారు. భోగి రోజునే ప్రధాన బ్యాంకుల ఏటిఎంల్లో నగదు నిల్వలు ఖాళీ అయ్యాయి. మచిలీపట్నం ఎస్‌బిఐ మెయిన్ బ్రాంచి, బైపాస్ రోడ్డు, విజయవాడ రోడ్డులోని చల్లరస్తా సెంటర్, బజారు బ్రాంచిల్లో, యూనియన్ బ్యాంకు రాబర్ట్‌సన్‌పేట, మసీదు సెంటర్ తదితర ప్రాంతాల్లోని ఎటిఎంల్లో నగదు లేక పోవడం సమస్యగా మారింది. ఇదే సమయంలో గూగుల్ పే, ఫోన్‌పే వంటి మనీ యాప్‌లు పనిచేయలేదు. కంకిపాడు, పెనమలూరు, గుడివాడల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. దీంతో నగదు కోసం పలువురు ఇబ్బందులు పడ్డారు.

మద్యం బెల్ట్‌షాపుల జోరు

ప్రభుత్వం బెల్ట్ షాపులను అరికడతామని చేస్తున్న హెచ్చరికలు కేవలం మాటలకే పరిమితమవుతున్నాయి. ఎక్కడా ఆచరణలో చిత్తశుద్ధి కానరావడం లేదు. జిల్లాలోని 55 ప్రాంతాల్లో జరిగిన కోడి పందేల బరులు, పేకాట శిబిరాల వద్ద బిర్యానీ, భోజనం, టిఫిన్ స్టాళ్లలాగానే మద్యం బెల్ట్‌షాపులను మందుబాబులకు అందుబాటులో ఉంచారు.

బరిలో నిర్వాహకుల హల్‌చల్

దాడి చేశాడు. దీంతో యువకులకు వాతలు పడ్డాయి. అలాగే జుజ్జూరుకు చెందిన పలువురు యువకులు బరివద్దకు వస్తుండగా, బైట దారి వద్ద బరి నిర్వాహకుడి అనుచరులు అడ్డగించారు. దీంతో వారి మధ్య మాటామాటా పెరిగింది. ఇంతలో బరి నిర్వాహకూడు అనుచరులతో కలిసి దూకుడుగా వచ్చి యువకులను చితకబాదారు. దీంతో గాయాలపాలైన బాధితులు చికిత్స నిమిత్తం నందిగామ ప్రభుత్వాసుపతి చికిత్స పొందారు.

బాధితులను పరామర్శించిన జనసేన నేతలు

గండేపల్లి బరి వద్ద నిర్వాహకుల చేతిలో దాడికి గుర్రై నందిగామ ఆసుపత్రిలో ఉన్న జూజ్జూరుకు చెందిన వారిని జనసేన నందిగామ నియోజకవర్గ ఇన్చార్జి టి.రమాదేవి పరామర్శించారు. బరి నిర్వాహకులు పందేలు వీక్షిస్తున్న జనసేన కార్యకర్తలపై దాడి చేయడం హేయమని ఆమె పేర్కొన్నారు. బాధితులను జనసేన జిల్లా కన్వీనర్ సామినేని ఉదయభాను బుధవారం ఫోన్లో పరామర్శించారు. తమ కార్యకర్తలపై బరి నిర్వాహకులైన టిడిటి నాయకులు దాడి చేసిన విషయాన్ని పార్టీ హైకమాండ్ దష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.

స్పందించని పోలీసులు


బరులవైపు కన్నెత్తి చూడని వైనం

గండేపల్లి బరి వద్ద నిర్వాహకులు వీక్షకులపై దాడి చేసినా స్థానిక పోలీసులు స్పందించలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఘర్షణ జరిగినప్పుడే సమాచారం ఇచ్చినా, కనీసం పోలీసులు అటువైపు కన్నెత్తి చూడలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిర్వాహకుల దాడిలో కొందరు వీక్షకులకు గాయాలై ఆస్పత్రిలో చేరినా ఎలాంటి చర్యలూ తీసుకోలేదని తెలిపారు. బుధవారం కూడా యథేచ్ఛగా కోడిపందేల బరి నిర్వహించినా పోలీసులు ఏమీచేయలేదని, పందేల నిర్వాహకులకు, పోలీసులకు మధ్య ఉన్న లోపాయకారి ఒప్పందాలే ఇందుకు కారణమని వారు చెబుతున్నారు.

పలుచోట్ల సంక్రాంతి వేడుకలు



బంటుమిల్లి మండలంలో బహుమతులు అందిస్తున్న దృశ్యం



అవనిగడ్డలో వేసిన ముగ్గు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ మండలంలో సంక్రాంతి వేడుకలు వాడవాడలా ఘనంగా నిర్వహించుకున్నారు. పాడిపంటలు పసిడి రాశులతో తెలుగులో గిల్లు అన్ని కళకళలాడుతున్న వేళ ఇంటి వాకిళ్లను రంగవల్లులతో అలంకరించి నూతన వస్త్రాలు ధరించి పరస్పరం సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపు కుంటూ ఆనంద ఉత్సాహాలతో పండుగను నిర్వహిం చుకున్నారు. హరిదాసుల ఆశీర్వచనాలు, గంగిరెద్దుల విన్యాసాలు, సంక్రాంతి పండుగకు ప్రతీకగా నిలిచే వేళ సంక్రాంతి కనుమ పర్వదినాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. సుదూర ప్రాంతాలలో ఉన్న కుటుంబ సభ్యులు కొత్త అల్లుళ్ల రాకతో తెలుగులో గిల్లు కళకళలాడాయి.

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లి మండలం మల్లేశ్వరం గ్రామంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. పది సంవత్సరాలు నుండి జొన్నలగడ్డ వెంకటేశ్వరావు, కందుల వెంకటేశ్వరావు, పీపేటి వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం ఈ ముగ్గులు పోటీలు నిర్వహిస్తున్నారు. గ్రామంలోని హహిళలు సంతోషంగా ఈ ముగ్గులు పోటీల్లో పాల్గొన్నారు. అనంతరం ఈ పోటీల్లో గెలు పొందిన విజేతలకు బహుమతులు అందించారు. కే దుర్గాభవానికి మొదటి బహుమతి, జి మధులతకి రెండో బహుమతి, జి లలితకు మూడవ బహుమతి అందించారు.

ఉండవల్లి శ్రీదేవిని కలిసిన నాయకులు

ప్రజాశక్తి-గన్నవరం : రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవిని బుధవారం ఆమె కార్యాలయంలో ఎంఈఎఫ్ గన్నవరం నియోజకవర్గ నాయకులు కలిశారు. కార్పొరేషన్ తరపున ప్రతి ఒక్క మాదిగ జాతికి అభ్యున్నతికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ఎం.ఈ. ఎఫ్ అధ్యక్షులు దేవరపల్లి ఏసుబాబు, పులపాక యేసు రత్నం, నిమ్మకూరు కోటేశ్వరరావు, దేవరపల్లి రాబర్ట్ జాన్సన్ పాల్గొన్నారు.



ఉండవల్లి శ్రీదేవికి పుష్పగుచ్ఛం అందిస్తున్న దృశ్యం

17న ధర్నాను జయప్రదం చేయాలి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి - గుడివాడ : రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 17న విజయవాడ ధర్నా చౌక్‌లో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరావు పిలుపు నిచ్చారు. బుధవారం స్థానిక అంజనేయపేటలోని సుందర్య భవనంలో ఏర్పాటు చేసి విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రయ్య డ్రైన్ ముంపు నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. భీమా పరిహారం చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ 20వేలు వెంటనే ఇవ్వాలని, విద్యుత్ స్మార్ట్ మీటర్లు ఉపసంహరించు కోవాలన్నారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని, కౌలురైతులకు గుర్తింపు కార్డులు, కృష్ణా గోదావరి డెల్టా పంట కాలువలు డ్రైనేజీలు ఆధునీకరించాలని తదితర సమస్యలపై ఈ నెల 17న జరిగే ధర్నాలో ప్రతి రైతు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం సీనియర్ నాయకులు నీలం మురళీకృష్ణరెడ్డి, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు శొంఠి ఉమామహేశ్వరరావు, నాగినేని వెంకటకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు సాయం



సాయం అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-చల్లపల్లి : అగ్ని ప్రమాద బాధితులను దాతలు ఆదుకోవాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చల్లపల్లి సబ్ బ్రాంచ్ చైర్మన్ నడకుదురు లీలా బ్రహ్మేంద్ర విజ్ఞప్తి చేశారు. చల్లపల్లి మండలం మంగళాపురంలోజిల్లా పరిషత్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలఉన్నత పాఠశాల వెనుక ఇటీవల నిరుపేద కుటుంబానికి చెందిన గొరిపర్తి శ్రీనివాసరావు - సుబ్బరావమ్మ కుటుంబం నివసించే పూరిల్లు అగ్ని ప్రమాదంలో పూర్తిగా కాలిపోయింది. బాధితులను బుధవారం రెడ్ క్రాస్, గ్రామీణ యువజన వికాస సమితి ప్రతినిధులు పరామర్శించారు. అవనిగడ్డ నియోజకవర్గ యువనాయకులు, గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్ సహకారంతో సమితి సభ్యులు చీరలు, దుప్పట్లు, లుంగీలు అందచేశారు. రెడ్ క్రాస్ జిల్లా శాఖ సహకారంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చల్లపల్లి సబ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో నాణ్యమైన వంట పాత్రలు, హెవీ టార్పాలిన్, బియ్యం, నిత్యావసర సరుకులు అందచేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ కార్యాలయ సీసీ తూము వెంకటేశ్వరరావు, చల్లపల్లి మండల ఆర్ఐ ఘంటసాల కష్ణమోహన్, రెడ్ క్రాస్ చల్లపల్లి సబ్ బ్రాంచ్ ఉపాధ్యక్షులు పేరం మధుసూధన రెడ్డి పాల్గొన్నారు.

చాట్ల శిఖామణికి నివాళి



శిఖామణి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

పామర్రు: చాట్ల శికామణి చిత్రపటానికి సిపిఎం మండల కార్యదర్శి ఓ గంగాధర్ ప్రసాద్ పూలమాలవేసి నివాళు లర్పించారు. రామస్వామి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం వేము పెదబాబు అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో గంగధర్ ప్రసాద్ మాట్లాడుతూ ఆనాడు పామర్రులో సిపిఎం అభివద్ధిలో శిఖామణి కీలకపాత్ర వహించారని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపైనా అనేక పోరాటం చేశారన్నారు. బరిగెల భీమేశ్వర రావు మాట్లాడుతూ పంచాయతీ సభ్యుడుగా ఆయన చేసిన కషిని కొనియాడారు. శాఖ కార్యదర్శి చాట్ల రాంబాబు, చాట్ల శ్రీనివాసరావు, కౌలురైతు సంఘం నాయకులు లక్ష్మణ్, ముళ్ళపూడి విల్సన్, ఆర్ వెంకటేశ్వరరావు, యార్లగడ్డ శ్రీనివాసరావు, కే నాగభూషణం, ఇంటి రాజు,డి రఘునాధరావు తదితరులు పాల్గొన్నారు.

నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు : సిఐ



ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ వన్‌టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని 1టౌన్ సిఐ శ్రీనివాస్ హెచ్చరించారు. బుధవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ వేలకు వేలు ఖర్చుపెట్టి ప్రభుత్వాలు, ప్రజలు, వ్యాపార సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ముఖ్యమైన కూడళ్ళలో, రోడ్లమీద, ఇళ్లల్లో, నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు పెడుతుంటే చట్టం అంటే గౌరవం లేని వ్యక్తులు నేరం చేసి తప్పించుకు తిరుగుతున్నారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వాహనదారులు తమ వాహనాలకు ముందు వెనుక నెంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్నారన్నారు. దానివలన తప్పు చేసిన వారిని పట్టుకోవడం కష్టతరమవుతుందని, ఎంత పెద్ద నేరమైన ఏదో ఒక వాహనంతో అనుసంధానం (లింకప్) అయి ఉంటుందన్నారు. ప్రతి నేరంలో నేరస్తులను పట్టుకోవడంలో వాహనాల నెంబర్లు అనేవి కీలక పాత్ర పోషిస్తాయన్నారు. రిజిష్టర్ చేసిన వాహనాలకు ఆర్‌టిఓ అఫీస్ నుండినెంబర్ ఇస్తారు కాబట్టి అలాంటిది రిజిస్ట్రేషన్ నెంబర్ వచ్చిన తర్వాత కూడా నెంబర్ ప్లేట్ లేకుండా కొంత మంది తిరుగుతున్నారన్నారు. కొంతమంది ప్రజలు మోటారు వాహనాలు చట్టం చలానాలు నుండి, పోలీసులు తీసే ఫోటోలు నుండి తప్పించుకునేందుకు నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడుపడం జరుగుతుందన్నారు. దీనిని అవకాశంగా మార్చుకుని పెద్ద పెద్ద నేరాలు చేసే నేరస్తులు పోలీసు లకు దొరకకుండా తప్పించుకు తిరుగుతున్నారన్నారు. ప్రజలందరూ తమ తమ వాహనాలకు తప్పని సరిగా ప్రభుత్వం జారీ చేసిన నెంబర్ ప్లేట్‌లను పెట్టుకుని పోలీస్‌లకి సహకరించాలని సిఐ శ్రీనివాస్ కోరారు.

అంబేద్కర్ విగ్రహం తొలగిస్తే ఆందోళన

ప్రజాశక్తి-అవనిగడ్డ : గుంటూరు జిల్లా తెనాలి లోని ఐతనగర్లో ఏర్పాటుచేసిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని తొలగిస్తే ఆందోళనకు దిగుతామని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోవ గోవర్ధన్ హెచ్చరించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెనాలి అయితా నగర్ వద్ద గత 28 సంవత్సరాల నుండి దశలవారీగా ప్రభుత్వం ఇచ్చిన పూర్తి అనుమతితో నిర్మాణమైన అంబేద్కర్ కాంస్య విగ్రహ నిర్మాణాన్ని తొలగించాలని గత నాలుగు రోజులుగా కుటిల ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. కులహంకారులు, రాజ్యాంగ వ్యతిరేక శక్తులు ఇటువంటి సంఘటనకు పాల్పడితే ప్రతి దళిత హదయం గర్జిస్తుందని, ఈ చర్యకు పాల్పడే వారి రాజకీయ భవిష్యత్తు పతనానికి బాట పడుతుందన్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించే చర్యకు స్వస్తి చెప్పాలని లేనిపక్షంలో ఆందోళనకు దిగుతామన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



శ్రీబాల వంశీకృష్ణ

ప్రజాశక్తి-ఉయ్యూరు : విజవాడ-మచిలీపట్నం జాతీయ రహదారిపై బుధవారం తెల్లవారు జామున కారు విద్యుత్ స్తంబాన్ని ఢీకొన్న ప్రమాదంలో కారు నడుపుతున్న పొట్లూరి శ్రీబాల వంశీకృష్ణ (37) అక్కడికక్కడే మృతి చెందాడు. పోరంకి చెందిన శ్రీబాల వంశీకష్ణ హైదరాబాద్‌లో ఓప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తూ సంక్రాంతి పండుగకు వచ్చి తన స్నేహితుడిని కారులో గుడివాడలో దింపేందుకు వెళ్లి తిరిగివస్తూ ఉయ్యూరు ఫ్లైఓవర్ సమీ పాన కారు విద్యుత్ స్తంబాన్ని ఢీకొని అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న ఉయ్యూరు పట్టణ పోలీసులు మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించి కేసునమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

కారు, బైక్ ఢీ : నలుగురికి గాయాలు

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండలం కప్తానుపాలెం 216 జాతీయ రహదారిపై బుధవారం రాత్రి 8 గంటల సమయంలో రోడ్డు ప్రమాదం జరిగింది. రెండు బైకులు, కారు ఢీకొన్న ఘటనలో నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను హుటాహుటిన మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

పల్నాడు జిల్లాలో ఇద్దరు చందర్లపాడు వాసులు మృతి

ప్రజాశక్తి - అచ్చంపేట (పల్నాడు జిల్లా) : తండ్రి అంత్యక్రియల అనంతరం కుమారుడు, మరో బంధువు మృత్యువాత పడ్డాడు. పల్నాడు జిల్లాలోని మండల కేంద్రమైన అచ్చంపేట పరిధిలోని చామర్రు బీసీ కాలనీలో బుధవారం జరిగిన ఘటనపై మృతుల బంధువులు, పోలీసుల కథనం ప్రకారం.. కాలనీకి చెందిన గౌతుకట్ల కోటయ్య (70) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. ఆయన అంత్యక్రియల్లో పాల్గొనేందుకు కృష్ణా జిల్లా చందర్లపాడు మండలం రామన్నపేటకు చెందిన తెల్లమేకల నాగేశ్వరావు (40) వచ్చాడు. మంగళవారం రాత్రి కోటయ్య కుమారుడు గౌతకట్ల నాగేశ్వరరావు (48), అతనికి బావమరిది అయిన తెల్లమేకల నాగేశ్వరరావు కలిసి మద్యం తాగారు. ఇద్దరికీ వాంతులు, విరోచనాలు కావడంతో ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందారు. మృతుల బంధువుల ఫిర్యాదు మేకు అచ్చంపేట సిఐ వెంకటప్రసాద్ కేసు నమోదు చేశారు. తెల్లమేకల నాగేశ్వరరావు మృతదేహాన్ని రామన్నపేటకు తరలించగా గౌతుకట్ల నాగేశ్వరరావు మృతదేహాన్ని సత్తెనపల్లి ఏరియా ఆస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

మసీదులో గ్రంథాలు ధ్వంసం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నం పంబలా గూడెం లోని పవిత్ర బిలాల్ మస్జీద్‌లో కొంతమంది అపవిత్రంగా చెప్పులతో ప్రవేశించి అక్కడ ఉన్న పవిత్ర గ్రంథాలను కింద పడవేసి తమ ఇస్తానుసారంగా ప్రవర్తించిన ఘటన మంగళవారం మచిలీపట్నంలో చోటు చేసుకుంది. ఈ ఘటనపై ముస్లిం సంక్షేమ సంఘం నాయకులు చిలకల పూడి పోలీసులకు పిర్యాదు చేయడంతో విసిఐ అబ్దుల్ నబి ఘటన స్థలాన్ని పరిశీలించారు. అన్ని మతాల వారు శాంతియుతంగా మచిలీపటన్నంలో ఎవరో కావాలని మత చిచ్చు పెట్టే విధంగా చేసిన ఈ ఘటన చాలా శోచనీయమని, ఘటనకు ప్పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ముస్లిం సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఎండీ సదర్ ఉద్దీన్ ఖురేషి అన్నారు.

సిపిఎం ఖండన : మచిలీపట్నం పంబలగూడెంలోని బిలాల్ మసీదులో పవిత్ర గ్రంథాలను, ఆ ప్రాంతాన్ని అపవిత్రం చేసినటువంటి వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని సిపిఎం మచిలీపట్నం నగర కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బూర సుబ్రమణ్యం మాట్లాడుతూ పవిత్రమైన మసీదులో వస్తువులు ధ్వంసం చేయటం ప్రజలందరూ ఖండించాలన్నారు. సిపిఎం మచిలీపట్నం నగర కమిటీ సభ్యులు ఎండి యూనస్ మాట్లాడుతూ ఇటువంటి చర్యలు మతాల మధ్య వైరం తెచ్చేవిగా ఉన్నాయని, దీనికి పాల్పడిన వారిని వెంటనే శిక్షించాలన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ రాజేష్, సిపిఎం నాయకులు కొడాలి శర్మ, కమిటీ సభ్యులు సిహెచ్ జయ రావు, టి చంద్రపాల్ ఉన్నారు.

పలుచోట్ల సంక్రాంతి సంబరాలు


జగ్గయ్యపేటలో గాలిపటాలు ఎగురవేస్తున్న దృశ్యం

సంక్రాంతి సంబరాలు పలుచోట్ల ఘనంగా జరిగాయి. గంగిరెద్దుల నృత్యాలు, భోగిమంటలు, హరిదాసు కీర్తనలు, భరతనాట్యం, ఆటలు, ముగ్గుల పోటీలతో సందడిగా జరిగాయి. చిన్నారుల కొత్తబట్టల కళకళలు, కేరింతలు యువతుల రంగురంగుల రంగవల్లులు, మహిళల పిండివంటలతో సంక్రాంతి సందడి సందడిగా చోటుచేసుకుంది.

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలో పాత పేట గడ్డ వద్ద ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంక్రాంతి సంబరాల్లో ముఖ్య అతిథులుగా జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురాం, శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, షరాబు వర్తక సంఘం అధ్యక్షులు శ్రీరాం రామకృష్ణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల కుమార్ రాజా, తుమ్మేపల్లి నరేంద్ర, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భోగి మంటలు, హరిదాసు కీర్తనలు, భరతనాట్యం, గంగిరెద్దుల నృత్యాలతో ప్రజలు సంతోషంగా అనంతరం స్టేజ్‌పై ప్రదర్శించిన వారికి పెద్దలు సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు, నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పట్టణంలోని బుద్ధ విహార్‌లో చిన్న పిల్లలతో కలిసి గాలిపటాలు ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పుడైతే పిల్లలు ఎప్పుడు చూసిన ఫోన్లో గేమ్స్ ఆడుతూ అసలైన సరదా ఆటలు కోల్పోతున్నారని, అసలు సంక్రాంతి అంటే గుర్తుకు వచ్చే రంగు రంగుల ముగ్గులు, బసవన్న నృత్యాలు, అమ్మమ్మ గారిల్లు, పిండి వంటలు, కుటుంబ సభ్యుల మధ్య ప్రేమ అనురాగాలు అన్నీ ఇప్పుడు చిన్న చిన్నగా మన నుంచి దూరమై పోతున్నాయని, పెద్దలుగా అవన్నీ మరొక్క సారి చిన్న పిల్లలకు తెలియజేసి మన పిల్లలను తద్వారా సమాజంలో విలువలతో కూడిన విచక్షణ ఉండేలా చూడటమే మనం వారికి ఇవ్వగలిగే అసలైన ఆస్తి అని అన్నారు. పిల్లలు జంక్ ఫుడ్ తినేదానికన్న హోం ఫుడ్స్ అలవాటు చేయాలని, ఫోన్ గేమ్స్ కాకుండా బయట ఆడే ఇలాంటి సరదా ఆటలు ఆడించే ప్రయత్నం చేయాలని, మానసికంగా కూడా ఎదుగుదల ఉంటుందని సైన్స్ ద్వారా కూడా నిరూపితమైనదని అన్నారు. గాలిపటాలు ఎగురవేసే సమయంలో డాబాలపై కాకుండా ఖాళీ ప్రదేశాల్లో కరెంట్ వైర్లకు దూరంగా ఉండాలని జాగ్రత్తలు పాటిస్తూ మర్చిపోలేని సంక్రాంతి పండుగ జరుపుకోవాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి సీనియర్ నాయకులు శ్రీరాం చినబాబు, మైనేని రాధ, పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండలంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. మూడు రోజులు ముచ్చటగా జరిగిన ఈ పండుగ సందర్భంగా ప్రజలు తమ వాకిళ్ల, గృహాలను అందమైన ముగ్గులతో అలంకరించుకున్నారు. పట్టణ ప్రాంతాల్లో ఉన్న బంధువులు, స్నేహితులు రాకతో మండలంలో పల్లెలు కళకళలాడాయి. రంగాపురం, బూరుగగూడెం గ్రామాల్లో జరిగిన సాంప్రదాయ కోడిపందాలలో పురుషులే కాకుండా, మహిళలు సైతం సంతోషంగా వీక్షించారు.


తిరుపతయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కాశీనాథ్, తదితరులు

కగ్గా తిరుపతయ్య వర్ధంతి


ప్రజాశక్తి - విజయవాడ : మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నగర కమిటీ ఆధ్వర్యంలో మాజీ నగర అధ్యక్షులు సీనియర్ నాయకులు కగ్గా తిరుపతయ్య 5వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. శ్రీశ్రీ భవన్లో తిరుపతయ్య చిత్రపటానికి యూనియన్ గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులుగా పనిచేసి కార్మికుల జీతాలు సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేశారని కార్పొరేషన్‌లో వివిధ సెక్షన్‌లో సానిటేషన్, వెహికల్ డిపో, వాటర్, పార్కు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, టౌన్ ప్లానింగ్, స్ట్రీట్ లైటింగ్, కంప్యూటర్ ఆపరేటర్స్, విస్తరింప చేయడానికి కార్మికులు ఏ సమస్యపై వచ్చినా సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేసేవారన్నారు. అటు అధికారులతో ఇటు కార్మికులతో మమేకమై యూనియన్ నిలబెట్టి కార్మికుల నమ్మకాన్ని పొందిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు సాదరబోయిన పెద్ద సుబ్బారావు, యూనియన్ నగర అధ్యక్షులు ఎస్.జ్యోతిబాసు, ఆర్గనైజ్ సెక్రెటరీ టి.ప్రవీణ్, నగర కోశాధికారి స్టీఫెన్ బాబు, నగర ఉపాధ్యక్షులు బి.సాంబులు, వెహికల్ డిపో ప్రధాన కార్యదర్శి జలసూత్రం నాగరాజు, పార్క్ సెక్షన టి.చిన్నా పాల్గొన్నారు.

కృష్ణా వర్సిటీ క్రికెట్ టీమ్ కెప్టెన్‌గా వరుణ్



ప్రజాశక్తి - జగ్గయ్యపేట : కృష్ణ యూనివర్సిటీ క్రికెట్ టీం కెప్టెన్‌గా జగ్గయ్యపేట పట్టణానికి చెందిన టి.వరుణ్ సాత్విక్ ఎంపికయ్యారు. జగ్గయ్యపేటకు చెందిన మరో విద్యార్థి భాను వరప్రసాద్ బ్యాట్స్ మన్‌గా ఎంపికయ్యారు. వీరిరువురు ఉత్తమ ప్రతిభ కనబరిచి కృష్ణ యూనివర్సిటీ టీంకు ఎంపికయ్యారు. వీరు విజయవాడ నలంద డిగ్రీ కాలేజీలో ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. జగ్గయ్యపేట బాలుర ఉన్నత పాఠశాల గ్రౌండ్‌లో గల బివి సాగర్ స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్, ఎసిఎ, కెడిసిఎ క్రికెట్ నెట్స్‌లో శిక్షణ తీసుకున్నారు. వీరికి ఈనెల 16 నుండి చెన్నైలో సౌత్ ఇండియా యూనివర్సిటీ టోర్నమెంటు మొదలు కానున్నాయి. దాదాపు ఈ టోర్నీలో 130 యూనివర్సిటీలు పాల్గొన్నాయి. ఈ టోర్నమెంట్‌లో జగ్గయ్యపేటకు చెందిన ఇరువురు ఎంపిక కావటం పట్ల పలువురు వీరిని అభినందించారు.

తిరుమలగిరికి వచ్చిన మధుసూదన్



ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమలగిరి శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని మంగళ వారం ప్రముఖ సినిమా, టివి నటుడు సిగం పల్లి మధు సూదన్ (చక్రవాకం జేమ్స్) దర్శించు కున్నారు. ఆయనకు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయనకు స్వామి వారి శేష వస్త్రములు, తీర్థ ప్రసాదాలు అందజేసినట్లు ఆలయ చైర్మన్ కొమరగిరి భరద్వాజ్ తెలిపారు.

భోగిమంటల్లో విద్యుత్ బిల్లులు దహనం


మాట్లాడుతున్న డి.వి.కృష్ణ

ప్రజాశక్తి - విజయవాడ : పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని, ట్రూ అప్ ఛార్జీలను ఎత్తివేయాలని కృష్ణలంక 22వ డివిజన్లో సిపిఎం ఆధ్వర్యంలో వాజ శ్రీను కొట్టు దగ్గర విద్యుత్ బిల్లులను భోగిమంటల్లో దహనం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ మాట్లాడుతూ విద్యుత్ భారాలను రద్దు చేయకుంటే మరో విద్యుత్ పోరాటానికి సిద్ధం అవ్వాల్సి ఉంటుందని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం అడ్డగోలుగా వివిధ పేర్లతో విద్యుత్ ఛార్జీలను పెంచిందన్నారు. మోడీ ఆదేశాల మేరకు గత వైసిపి ప్రభుత్వం మోపిన విద్యుత్ భారాలను నేటి కూటమి ప్రభుత్వం అమలుచేస్తుందని దుయ్యబట్టారు. గత ప్రభుత్వం బాటలో నడుస్తూ కూటమి ప్రభుత్వం ట్రూ అప్‌ఛార్జీలు, సర్దుబాటు ఛార్జీలు వసూలు చేస్తుందని అన్నారు. ఎన్నిలకు ముందు అదనపు చార్జీలను వెయ్యబోము, విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తాము అని ఎన్నికల్లో వాగ్దానం చేసి దానికి భిన్నంగా నేడు కూటమి ప్రభుత్వం రూ.17 వేల కోట్ల భారాన్ని ప్రజలపై వేయటం సరైంది కాదని అన్నారు. ప్రభుత్వం పునరాలోచించి పెంచిన విద్యుత్ ఛార్జీలను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ప్రజలే సరైన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. విద్యుత్ భారాలు తగ్గించకపోతే విశాల ఐక్య ఉద్యమం ద్వారా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తూర్పు సిటీ కార్యదర్శి వర్గ సభ్యులు బత్తుల చిన్నారావు, శాఖ కార్యదర్శులు కాయల లక్ష్మణరావు, తూబాటి తాండవ కష్ణ, వాజ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

17 నుంచి ఉరుసు ఉత్సవాలు


పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : హిందూ, ముస్లింలు ఐక్యంగా ఆరాధించే హజరత్ కాలే మస్తాన్ షా అవులియా బాబా 133వ ఉరుసు ఉత్సవాలు ఈ నెల 17 నుంచే ఘనంగా ప్రారంభం కానున్నాయి. గుంటూరులో ఈ నెల 17 శుక్రవారం నుంచి 21 మంగళవారం వరకు అత్యంత వైభవంగా జరిగే ఉరుసు ఉత్సవాలకు యాత్రికులందరూ తరలి రావాలని జగద్గురువులు హజరత్ కాలే మస్తాన్ షావలి దర్గా ధర్మకర్త రావి రామ్మోహన్ రావు కోరారు. విజయవాడ లోని ఒక హోటల్‌లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సందర్భంగా రామ్మోహన్ రావు మాట్లాడుతూ హిందూ, ముస్లింలు ఐక్యంగా ఆరాధించే దైవం మస్తాన్ బాబా అని చెప్పారు. 133వ ఉరుసు ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. జనవరి 17న చాందిని అలంకరణతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని, అదే రోజు అన్నదానం, రాత్రి 11 గంటలకు సందల్ (గంధం) ఊరేగింపు వేలాది మంది భక్తులతో కొనసాగుతుందని వివరించారు. చివరి రోజైన 21న బాబా ఆశీనులైన కుర్చీని యథాస్థానంలో ఉంచడంతో ఉత్సవాలు వైభవంగా ముగుస్తాయని తెలిపారు. విలేకరుల సమావేశంలో రావి దుండేస్వరి, రావి మస్తాన్ రావు, ఉర్సు నిర్వహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రేమవిందు



ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల వైసిపి మొదటి అధ్యక్షుడు, రెడ్డిగూడెం పిఎసిఎస్ అధ్యక్షుడు కీర్తిశేషులు రేగళ్ళ సత్యనారాయణ రెడ్డి 11వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో గల ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ సంస్థల కార్యాలయంలో నిరుపేదలైన వారికి ప్రేమవిందు (అన్న సంతర్పణ) నిర్వహించారు. రేగళ్ళ సత్యనారాయణ రెడ్డి కుమారుడు రేగళ్ళ శ్రీనాథ్ రెడ్డి ఆర్థిక సహాయంతో వైస్ ఎంపిపి, వైసిపి నాయకులు చాట్ల రాబర్ట్, రెడ్డిగూడెం ఎంపిటిసి సభ్యులు కుప్పిరెడ్డి వరప్రసాద్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు గుడిసె ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఉయ్యూరు సత్యనారాయణరెడ్డి ద్వారా నిర్వహించిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు విజయ్ కుమార్ చాట్ల, కార్యదర్శి సిహెచ్.హన్న తదితరులు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న నాయకులు

శ్రీరామనేని సాయి, శ్రీనివాసరావు వర్ధంతి

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండలం కమ్మవారిపాలెం గ్రామంలో బుధవారం డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీరామనేని సాయి, శ్రీరామనేని శ్రీనివాసరావు 24వ వర్ధంతి బుధవారం నిర్వహించారు. గ్రామంలో సాయి స్థూపం వద్ద సాయి, శ్రీనివాసరావు చిత్రపటాలకు ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, సిపిఎం నాయకులు సయ్యద్ ఖాసిం, ఎవి నారాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీరామనేని సాయి, శ్రీనివాసరావు ఆశయాలను సాధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్మవారిపాలెం గ్రామ నాయకులు శ్రీరామనేని లక్ష్మీ నారాయణ, పత్తిపాటి శ్రీనివాసరావు, గ్రామ నాయకులు శ్రీరామనేని సత్య నారాయణ, శ్రీరామనేని నవీన్, కిషోర్, సాంబ తదితరులు పాల్గొన్నారు.

యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ చెరువు బజార్, మయూరి టాకీస్ సమీపంలో బుధవారం పాములపాటి జస్వంత్ అనే యువకుడు వేసుకుని ఆత్మ హత్య చేసుకున్నారు. యువకుడు మృతదేహాన్ని నందిగామ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వివరాలు ఇంకా రాలేదని కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

రైతు పేటలో యువకుడు వీరంగం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ 11వ వార్డులో బుధవారం రాత్రి షేక్ జిలాని మద్యం మత్తులో వీరంగం సృష్టించాడు. మహిళలపై కారణం లేకుండా దుర్భాషలాడుతూ ఇళ్ల మీద గొడవకు దిగడంతో మహిళలు దేహశుద్ధి చేశారు. క్షతగాత్రుడు నందిగామ ప్రభుత్వ ఆస్పత్రి లో చికిత్స పొందుతున్నారు.

జోరుగా కోడిపందేలు

● చేతులు మారిన కోట్ల రూపాయలు ● కన్నెత్తిచూడని పోలీసులు


తోట్లవల్లూరు మండలంలో కోడిపందేలు


కూచిపూడిలో పందేలు నిర్వహిస్తున్న దృశ్యం


తోట్లవల్లూరు మండలంలో కోతముక్క ఆడుతున్న దృశ్యం


ఉయ్యూరు మండలంలో పందేలు నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-ఉయ్యూరు : మండలంలోని కాటూరు, ఆకునూరులో కోడి పందేలు, పేకాట పెద్దయెత్తున జరిగాయి. కాటూరు పెద్ద బరిలో లక్షలో, ఆకునూరులో రూ.50 వేలకు పందేలు కాయగా లక్షల రూపాయలు చే తులు మారాయి. పందేలతో పాటు జూదం, పేకాట, కాయ్ రాజా కాయ్, పెద్దబజార్ చిన్న బజార్ వంటి జూద క్రీడాలు బారీగా జరిగాయి. జిల్లాతో పాటు పొరుగు జిల్లాల నుంచి పందేం రాయుళ్ళ, పేకాటరాయుళ్ల తరలివచ్చారు. పందేలు తిలకించేందుకు మహిళలు, యువతులు తరలివచ్చి గ్యాలరీలు, బరిల్లో కూర్చుని పందేలు కాశారు. మూడురోజులపాటు పందేలు, పేకాట రాత్రి పగలు నిర్వహించారు. చిన్నబజార్ పెద్దబ జార్ వంటి జూదక్రీడల వద్ద మహిళలు సందడి చేస్తూ పందేలు కాయడం విశేషం. **ప్రజాశక్తి-చల్లపల్లి :** సంక్రాంతి పండగ వేళ కోడిపందాలు, జూదం కు తావు లేదంటూ ప్రగల్బాలు పలికి, నానాహడావుడి చేసిన రెవిన్యూ, పోలీస్ అధికారులు పండుగ మూడు రోజులు అనుమతి ఇవ్వటంతో మండల పరిధిలోని వెలువోలు, మొవ్వ మండల పరిధిలోని పెడసనగల్లు, కూచిపూడి, కాజా గ్రామాలలో కోడిపందాలు విచ్చలవిడిగా నిర్వహించారు. లక్షలాది రూపాయలు చేతులు మారినట్లు ప్రజలు బాహాటంగానే చెప్పుకున్నారు. భోగి పండుగ ముందు రోజు బరుల వద్ద టెంట్లు తొలగిస్తూ హడావుడి చేసిన అధికారులు, సాయంత్రానికి ఒక్కసారిగా మనసు మార్చుకుని ఆ వైపు కన్నెత్తి చూడకపోవటం పై ప్రజలు బహటంగానే విమర్శలు గుప్పిస్తున్నారు. కోడిపందాల బరుల వద్ద హడావుడి చేసి నిర్వాహకుల నుంచి భారీ మొత్తంలో డబ్బులు దండుకున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక బరుల నిర్వాహకులు పందెం రాయాళ్ల దగ్గర్నుంచి అందిన కాడికి దోచుకున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. కోడిపందాలతో పాటు పేకాట, చిత్తులాట, కాయ్ రాజా కాయ్, లోనా బయట, కోత ముక్క ఇలా వివిధ ఆటలను బరుల వద్ద నిర్వహించి పరిధిలో నుంచి ఆయన కాడికి దోచుకున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కనుమ రోజు సైతం పందెపరాళ్ళు ఉత్సాహంగా పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తోట్లవల్లూరు :** మండలంలో భారీగా కోడిపందేల నిర్వహణ జరిగింది. వల్లూరుపాలెం, తోట్లవల్లూరు, గరికపర్రు, కుమ్మమూరు గ్రామాలలో తెలుగు తమ్ముళ్ల ఆధ్వర్యంలో కోడిపందాల బిరులను అట్టహాసంగా నిర్వాహకులు ఏర్పాటు చేశారు. కోడిపందాలు పేకాట భారీగా నిర్వహించారు. మండలంలోని గరికపర్రు గ్రామంలో బిరులను పందెం రాయుళ్ళను ఆకర్షించే విధంగా తయారు చేశారు. భారీ టెంట్లు ఏర్పాటుచేసి, కోడిపందాల బిరులకు ఇనుపకంచెను ఏర్పాటు చేశారు.

కంకిపాడులో పాల్గొన్న తెలంగాణ ఎంపీ

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు స్థానిక హరివిల్లు వెంచర్ దగ్గర జనసేన నేత ముప్పా రాజా ఆధ్వర్యంలో జరుగుతున్న కోడిపందేలు చూసేందుకు తెలంగాణకు చెందిన ఆదిలాబాద్ ఎంపీ నగేష్ వచ్చారు. తన జీవితంలోనే తొలిసారి కోడిపందాలను చూస్తున్నాని తెలుగు ధనం ఉట్టిపడేలా ఏర్పాట్లు చేశారని నగేష్ తెలియజేశారు. నగేష్ గతంలో ఎన్టీఆర్,చంద్రబాబు క్యాబినెట్‌లో రెండు సార్లు మంత్రిగా పనిచేశారు. ప్రస్తుతం బీజేపీ ఎంపీగా కొనసాగుతున్నారు.


కంకిపాడు మండలంలో ఎంపిని ఆహ్వానిస్తున్న స్థానికులు

విజేతలకు బుల్లెట్ అందజేత

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : కోడిపందేల పోటీలలో గెలుపొందిన విజేతలకు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము చేతుల మీదుగా బుల్లెట్‌ను మంగళవారం అందజేశారు. సంక్రాంతి సందర్భంగా మండలంలోని వేమవరం గ్రామములోని కోడి పందాల పోటీలలో గెలుపొందిన భాష, రెడ్డి, బాబీ లకు 2 లక్షల 70 వేలు విలువగల రాయల్ ఎన్ఫీల్డ్ బైక్ ను అందజేశారు. ఇలాంటి బహుమతులు నిర్వాహకులు ఏర్పాటు చేయడంతో ఇతర ప్రాంతాల నుండి కూడా ఎక్కువ మంది కోడిపందాల పోటీలకు ఆసక్తి చూపిస్తున్నారు. గెలుపొందిన విజేతలు ఆనందాన్ని వ్యక్తం చేశారు.



ఘనంగా కవిరాజు జయంతి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని అంగలూరులో కవి రాజు జయంతి సందర్భంగా బుధవారం ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. హేతువాది, స్వాతంత్ర సమరయోధుడు కవి రాజు ఘనతను గూర్చి వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రవికుమార్, ఉప సర్పంచ్ త్రిపురనేని సురేష్, గ్రామస్తులు పాల్గొన్నారు


కవి రాజు విగ్రహానికి నివాళు లర్పిస్తున్న దృశ్యం

ముగిసిన జోసఫ్ తంబి మహోత్సవాలు


ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న భక్తులు

ప్రజాశక్తి-ఉంగుటూరు : బ్రదర్ జోసఫ్ తంబి ధన్యజీవి అని విజయవాడ మేత్రాణులు తెలగ తోటి రాజారావు అన్నారు. మండలంలోని పెద్ద ఆవుటపల్లిలో గత మూడు రోజులుగా జరుగుతున్న బ్రదర్ జోసప్ తంబి 80 వ



వర్ధంతి మహెూత్సవాలు ముగింపు సందర్భంగా బుధవారం నిర్వహించిన సమిష్టి దివ్య పూజా బలి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజారావు పాల్గొని మాట్లాడారు. తంబి ధన్యుడని, ఆయన జీవించి ఉండగా ఎన్నో అద్భుతాలు చేశారని, కుల మత బేధాలు లేకుండా అందరిని ఆదరించి ప్రేమించారని, అందుకే నేడు ఆయనను ఒక పునీతుని గా ఆదరిస్తున్నారు అని అన్నారు. పూజలో బ్రదర్ ఫాదర్ అభిలాష్ నిర్వహణలో గీతాలను ఆలపించారు. పూజానంతరం బిషప్ మేరీమాత ప్రావిన్స్ ప్రొవెన్సియల్ రెవ ఫాదర్ ప్రత్తిపాటి మరియదాసు, పుణ్యక్షేత్రారెక్టర్ పాలడుగు జోసఫ్, విచారణ గురువులు అభిలాష గోపు బిషప్ రాజారావు కు సన్మానాలు చేసి తంబి మెమొంటో అందజేశారు. ఫాదర్ వినయ్ ఆద్వర్యంలో వివిధ కళా రూపాలు ప్రదర్శించి భక్తులను ఆనందింపజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ విచారణ గురువులు, కన్యా స్త్రీలు సంఘ పెద్దలు బక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


ఏర్పాట్ల వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ డికె బాలాజీ

19న కొండపావులూరుకు అమిత్ షా రాక

● ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్, ఎస్‌పి

ప్రజాశక్తి-గన్నవరం : కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ఈ నెల 19వ తేదీన గన్నవరం మండలం కొండపావులూరులో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్మెంట్ 10వ బెటాలియన్ ఎన్ డి ఆర్ ఎఫ్ క్యాంపస్‌ల ప్రారంభోత్సవం చేయనున్నారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీఆర్ గంగాధరరావు, ఎన్డీఆర్ఎఫ్ ఉన్నతాధికారులతో కలసి ఏర్పాట్లను మంగళవారం పరిశీలించారు. అమిత్ షా పర్యటన లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర కేంద్ర మంత్రులు కూడా పాల్గొనే అవకాశం ఉందని, ఏర్పాట్లు పక్కగా నిర్వహించాలన్నారు. అయా క్యాంపస్ ల ప్రారంభోత్సవాలతో పాటు ఆయా క్యాంపస్ ల నమూనా పరిశీలన, రెండు క్యాంపస్ లలో కేంద్ర మంత్రి ట్రీ ప్లాంటేషన్, క్యాంపస్ ల పరిశీలన, ఎన్డీఆర్ఎఫ్ ఎక్విప్మెంట్ పరిశీలన, పబ్లిక్ మీటింగ్ ఉంటాయని, ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్ ఎస్పీ సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి వెన్యూ వద్ద ఇన్చార్జులను నియమించాలన్నారు. ఎన్ఐడిఎం క్యాంపస్ ఇంచార్జ్ కల్నల్ పి ఎస్ రెడ్డి, ఎన్ డి ఆర్ ఎఫ్ క్యాంపస్ ఇంచార్జ్ కమాండెంట్ వివిఎన్ ప్రసన్నకుమార్, గుడివాడ ఉయ్యూరు ఆర్డీవోలు బాలసుబ్రమణ్యం, హేలా షారోన్, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ యస్.షర్మిష్ట, డ్వామా పిడి ఎన్ వి శివప్రసాద్ యాదవ్, జిల్లా ఫైర్ అధికారి ఏసురత్నం సంబంధిత అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.



సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి వెండి బిందె బహూకరణ

ప్రజాశక్తి-మోపిదేవి : గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి దాతలు కలశం బిందెను సమర్పించారు. బుధవారం చల్లపల్లి వాస్తవ్యులు కొల్లు చాందిని ఫణి సాయి కరిష్మా కుటుంబ సభ్యులు స్వామివారికి భక్తితో 500 గ్రాములు బరువు కలిగిన వెండి పూర్ణ కుంభం బిందె (సుమారుగా 55 వేల రూపాయలు) కానుకగా ఆలయ సూపర్డెంట్ బొప్పన సత్యనారాయణకి అందజేశారు. ఆలయ అధికారులు దాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి-చల్లపల్లి : ప్రముఖ పారిశ్రామికవేత్త, వితరణశీలి, కోనేరు వెంకట్రామయ్య ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు కోనేరు మారుతీప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా ఆయన మిత్రులు, చల్లపల్లి ఉప సర్పంచ్ ముమ్మనేని నాని మిత్రబందం స్థానిక సీయోను అనాధ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి డీసీ ఛైర్మన్ నిడమానూరి దిలీప్ కుమార్, తొట్టెంపూడి మల్లి, అంబటి భువనేశ్వరరావు, బుల్లా కిషోర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాని మేనకోడళ్ల ఆశ్రమ నిర్వహణకు ఐదు వేల రూపాయలు వితరణగా అందించారు.

పందేల బరులు... పేకాట శిబిరాలు

సాంప్రదాయం పేరుతో కోడి పందేలను నివారించలేకపోయిన అధికార యంత్రాంగం పలుచోట్ల ప్రత్యేకంగా జూదగాళ్ళు ఏర్పాటు చేసిన పేకాట శిబిరాలను పట్టించుకోలేదు. పగలు, రాత్రి శిబిరాలు ఏర్పాటు చేసి ఆడినా అధికారులు తెలిసీ తెలియనట్లుగా వ్యవహరించారు.

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు బైపాస్ రోడ్డు, అయ్యప్ప స్వామి దేవాలయం సమీపంలో గల వినాయక పంక్షన్ హాల్స్, ఆంధ్రా బ్యాంక్ ప్రాంతంలో పేకాట శిబిరాలు పెద్దఎత్తున కొనసాగించిన నిర్వాహకులు పెద్ద ఎత్తున సొమ్ము చేసుకున్నారు. ఈ శిబిరాలను అధికార పార్టీకి చెందిన వారు నిర్వహించడం విశేషం. అధికార పలుకుబడి, ధన బలంతో జూదం నిర్వాహకులు అధికార యంత్రాంగానికి ఎర చూపి యధేచ్ఛగా మూడు రోజులు పేకాట శిబిరాలలో కోసాట, లోనా బయట, కత్తెర ఆటలు ఆడించి పెద్ద ఎత్తున సొమ్ము చేసుకున్నారు. మరోక పక్క కోడిపం దాలు కూడా జోరుగా సాగాయి. కోడిపందాల శిబిరాలలో కూడా పేకాట, నెంబర్లాట, బొమ్మలా ట రింగాట, గుండు వంటి జూదాళ్లలో వేలాది మంది సొమ్మును పోగొట్టుకున్నారు. తిరువూరు మండలంలో మూడు, పట్టణ పరిధిలో మూడు కోడిపందాల బరుల్లో పందేలను చూడటానికి ఈసారి పురుషులతో పాటు మహిళలు కూడా రావటం విశేషం. ఈమూడు రోజుల కోడిపం దాల, పేకాట శిబిరాల్లో కోట్ల రూపాయలు చేతులు మారాయి. తెలంగాణ రాష్ట్రానికి సరిహద్దున తిరువూరు ఉండటంతో ఆ ప్రాంతం నుండి కూడా జూదగాళ్లతో పాటు చూడటానికి వచ్చే వారితో శిబిరాలు కిటకిటలాడాయి. ముత్తగూడెం చెక్ పోస్ట్ సమీపంలోని మామిడి తోటలో నిర్వహించిన కోడి పదెం బరులో మంగళవారం రాత్రి చోటు చేస్తున్న చిన్నపాటి ఘర్షణలో ఒక వ్యక్తికి గాయం అవ్వగా నిర్వాహకులు అతన్ని ఆసుపత్రిలో చేర్పించి వైద్యం చేయించినట్లు తెలిసింది.

దొంగల చేతి వాటం

రెండు కోళ్ల కాళ్లకు కత్తులు కట్టి అవి అవి బరులో ఎలా పొడుచుకుంటున్నాయో చూసి ఆనంద పడుతుంటే ఇదే అదునుగా చూసుకుని కొంతమంది దొంగలు జేబుల్లో సెల్‌ఫోన్లు తీసుకుని తమ చేతివాటం ప్రదర్శించారు. ఎవరి పని వాళ్లన్నట్లుగా సుమారు 50 ఫోన్లు దొంగిలించపడ్డాయని, పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వలేక లబోదిబో అంటున్నారు బాధితులు.

హుషారుగా కోడిపందేలు

జగ్గయ్యపేట: మండలంలోని జగ్గయ్యపేట, చిల్లకల్లు, తక్కెళ్ళపాడు, షేర్ మహమ్మద్ పేట, బూదవాడ, తిరుమలగిరి, గండ్రాయి గ్రామాలలో మంగళ, బుధవారాలు సంక్రాంతి, కనుమ పండుగ రోజులలో పందెం రాయళ్ళ కోడిపందేలు నిర్వహించారు. ప్రత్యేకంగా కోడి పందేల కోసం బరులను టెంట్లను ఏర్పాటు చేసిన పందెం రాయళ్ళ కోళ్లకు కోడి కత్తులు కట్టి లక్షలాది రూపాయలతో కోర్టు ఆదేశాలను, పోలీసులను సైతం లెక్కచేయకుండా కోడిపందాలు నిర్వహించారు. కోడిపందాలు వేయొద్దని హెచ్చరించిన పోలీసులు సైతం ఈ కోడిపందేల పట్ల మిన్నకుండిపోయారు.

కోడి పందాల వద్ద ఘర్షణ

మండలంలోని షేర్ మహమ్మద్ పేట క్రాస్‌రోడ్‌లో మంగళవారం కోడి పందాల బరి వద్ద యువకుల మధ్య ఘర్షణ జరిగింది. బైక్‌పై వచ్చే యువకులను అడ్డగించి కర్రలతో కొంతమంది వ్యక్తులు వారిని కొట్టినట్లు తెలుస్తుంది. దీంతో ఒక్కసారిగా బరివద్ద ఘర్షణ వాతావరణం నెలకొనడంతో విషయం తెలుసుకున్న చిల్లకల్లు పోలీసులు హుటాహుటిన కోళ్ల బరి వద్దకు వచ్చి ఇరువర్గాలను చదరగొట్టినట్టు తెలుస్తుంది.

వత్సవాయి : వత్సవాయి లింగాల మంగళ్ గ్రామాల్లో బరులు నిర్వహించారు వత్సవాయిలో 3, లింగాలలో రెండు మంగొల్లులో రెండు బరులు వేసి కోడి పందాలు నిర్వహించారు. కోడి పందాలు, కుండాట, పేకాట, వైన్ షాపు, టి స్టాళ్లు, బిర్యానీ పాయింట్లు నిర్వహించారు.



జగ్గయ్యపేటలో నిర్వహిస్తున్న కోడిపందెం



తిరువూరులో హోరాహోరీగా సాగుతున్న కోడి పందెం

కనుమ రోజు బుధవారం రాత్రి పాత కక్షలు నేపథ్యంలో



వత్సవాయిలో ....



వత్సవాయిలో నిర్వహిస్తున్న జూదక్రీడలు

అడవిరావులపాడు గ్రామంలో ఘర్షణ

ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండలం అడవి రావులపాడు గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఈ వర్గాల మధ్య జరిగిన దాడిలో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులు నందిగామ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సేకరించిన వివరాల ప్రకారం నందిగామ మండలం అడవిరావులపాడు గ్రామానికి చెందిన ఆకుల నరసింహారావు గొట్టుముక్కల హరీష్ గొట్టుముక్కల రాజ్యలక్ష్మిలపై గ్రామానికి చెందిన రెడ్డి రాంబాబు, స్వామి, శివ తదితరులు దాడి చేశారు. క్షతగాత్రులు నందిగామ ప్రభుత్వ ఆస్పత్రి లో చికిత్స పొందుతున్నారు.

సౌలభ్యం, వినోదం, షాపింగ్ కోసం 'వి'

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నేటి వేగవంతమైన ప్రపంచంలో సౌకర్యవంతమైన కనెక్టివిటీ, సరసమైన వినోద ఎంపికల కోసం ప్రత్యేకంగా వి యాప్ ప్రారంభించినట్లు సంస్థ ప్రతినిధి పి.కుమార్ తెలిపారు. నగరంలోని వి స్టోర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలు తెలిపారు. వి వన్‌స్టాప్ షాప్ ప్లాట్‌ఫామ్ అయిన వి యాప్, ఇవన్నీ సాధ్యం చేయడానికి ఇక్కడ ఉందన్నారు. ఇది కేవలం ఒక యాప్ కంటే ఎక్కువ అని, ఇది వి ఖాతాను నిర్వహించడంలో సహాయపడటమే కాకుండా చెల్లింపులు, వినోదం, ఇ-కామర్స్ కోసం ఏకీకృత పరిష్కారంగా నిలుస్తుందని తెలిపారు. వి యాప్ కేవలం టెలికాం సేవల గురించి మాత్రమే కాదని ఇది జీవితాన్ని సరళీకృతం చేయడం గురించి, ఆధునిక వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా రూపొందించబడిందన్నారు.

లయన్స్‌గేట్ ప్లేతో 'వి' భాగస్వామ్య ఒప్పందం

ప్రముఖ టెలికాం ఆపరేటర్ వి, ప్రీమియం స్ట్రీమింగ్ సర్వీస్, లయన్స్‌గేట్ ప్లేతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రకటించినట్లు సంస్థ ప్రతినిధి ఎల్.కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. దీనితో, అత్యుత్తమ కంటెంట్‌తో కూడిన ప్రత్యేక లైబ్రరీని వినియోగించే అవకాశం వినియోగదారులకు కలుగుతుందన్నారు. యాక్షన్ బ్లాక్‌బస్టర్‌లు, ఐకానిక్ ఫ్రాంచైజీలు, ప్రశంసలు పొందిన చలనచిత్రాలు, సిరీస్‌లు, గ్లోబల్ అవార్డులు, ప్రత్యేకమైన ప్రీమియర్లు, డబ్బింగ్ కంటెంట్ శ్రేణిని కలిగి ఉన్న లయన్స్‌గేట్ ప్లే సాటిలేని వినోద అనుభవాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ భాగస్వామ్యంతో వి ఒటిటి పోర్ట్‌ఫోలియో మరింత విస్తరిస్తుందని అన్నారు. ప్రీమియం, విభిన్నమైన హాలీవుడ్ సినిమాల లైబ్రరీ, ఒరిజినల్ సిరీస్, అంతర్జాతీయ శీర్షికలు, మరిన్నింటిని సరసమైన ధరకు అందిస్తుందని తెలిపారు.



చందర్లపాడులో గొర్రె పొట్టేళ్ల పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

గొర్రె పొట్టేళ్ల పోటీలకు మంచి స్పందన

ప్రజాశక్తి - నందిగామ : కోడి పందేల బరులు ప్రజలు తీవ్రంగా నష్టపోతుండగా కనుమ పండుగ సందర్భంగా నందిగామ నియోజకవర్గం చందర్లపాడులో గొర్రెపొట్టేళ్ల పోటీలు నిర్వహించారు. నాగార్జున సాగర్ ఎడమ కాలువ ప్రెసిడెంట్ కోట వీర బాబు, గొర్రెల మేకల సంఘం జిల్లా అధ్యక్షుడు దుద్దుకూరి కృష్ణ, టిడిపి నాయకులు దుద్దుకూరి శ్రీనివాసరావు, దాసరి ఏసుప్రభ, తదితరుల ఆధ్వర్యంలో బుధవారం పెద్ద ఎత్తున గొర్రె పొటేళ్ల పోటీలు నిర్వహించారు. పలు చోట్ల సుమారు ఇరవై గొర్రె పొటేళ్లు పందులలో పాల్గొన్నాయి. మొదటి బహుమతి రూ.10 వేలు ఎర్రుపాలెం మండలం రాజులదేపాడు గ్రామస్తులు కైవసం చేసుకున్నారు. రెండవ బహుమతి రూ.8 వేలు మదిర మండలం దెందుకూరు గ్రామస్తులు, మూడో బహుమతి రూ.6 వేలు ముప్పాళ్ళ, నాల్గవ బహుమతి రూ.4 వేలు పొక్కునూరు గ్రామస్తులు కైవసం చేసుకున్నారు. గొర్రె పొటేళ్ల పోటీలకు ప్రజల నుండి మంచి స్పందన లభించింది.

మహిళ అనుమానాస్పద మృతి



ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండలం ఐతవరం గ్రామంలో అక్రమ సంబంధం నేపథ్యంలో మహిళ అనుమానాస్పదంగా మృతి చెందింది. అదే గ్రామానికి చెందిన చింతల నాగేంద్రమ్మ(33), గ్రామంలో తొగటి హనుమంతరావుతో వివాహేతర సంబంధం కొనసాగుతోంది. కొన్ని నెలలుగా ఇద్దరు గొడవ పడుతున్నారు. బుధవారం తెల్లవారుజామున నాగేంద్రమ్మ రక్తపు మడుగులో పడిఉంది. గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నందిగామ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నాగేంద్రమ్మ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నందిగామ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

ఖాతాదారులకు నాణ్యమైన సేవలే లక్ష్యం

ప్రజాశక్తి - విజయవాడ : ఖాతాదారులకు మెరుగైన, నాణ్యమైన సేవలందించటమే లక్ష్యంగా నిరంతరం కృషిచేస్తున్నామని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ డివిజనల్ (విశ్రాంత) ఛీఫ్ హెడ్ ఎ.అనిల్‌కుమార్ అన్నారు. విజయవాడ పైలెట్ సర్వీస్ స్టేషన్ (పెట్రోల్ బంక్) ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, డీలర్స్ (మహాత్మాగాంధీరోడ్డు (బందరురోడ్డు) ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని వినియోగదారులకు ఉచిత బహుమతిగా మంగళవారం వారి కుటుంబ సభ్యుల ఫోటోలతో కూడిన 2025 క్యాలెండర్‌ను పైలెట్ సర్వీసు స్టేషన్ పెట్రోలు బంకులో ఉదయం 10 నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకూ 850 మందికి ఉచితంగా ప్రింట్ చేసి అందజేశారు. మహిళలు ప్రత్యేకంగా పిల్లలు పాల్గొని ఎంతో ఉత్సాహంగా ఫోటోలు ఆనందాన్ని వెలిబుచ్చారు. అనిల్‌కుమార్ మాట్లాడుతూ వినియోగదారులకు అందుబాటులో ఉంటూ వారికి చేరువయ్యేందుకు ఇలాంటి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. పైలెట్ సర్వీస్‌స్టేషన్ పెట్రోలు బంకు అధిపతి ఎం.వి.వి.సత్యనారాయణ మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా ఏటేటా నూతన సంవత్సరం, సంక్రాంతి, ఉగాది, క్రిస్మస్, రంజాన్ తదితర పండుగల సందర్భంగా వినియోగదారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తుండగా విశేషమైన ఆదరణ లభిస్తోందన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా గుడ్డ సంచుల పంపిణీ, మొక్కలు అందజేయటం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీచేస్తున్నామన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా సేల్స్ మేనేజర్ కె.వరప్రసాద్ మాట్లాడుతూ పైలెట్ సర్వీస్ స్టేషన్ పెట్రోలు బంకు మేనేజర్ కె.వెంకటప్పయ్య మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందిస్తూనే వారి సంక్షేమం కోసం సరికొత్త కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఐసిఎల్ ద్వారా పలు రాయితీ కార్యక్రమాలు సైతం అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నందకిశోర్, వినియోగదారులు, పెట్రోలుబంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వినియోగదారులకు ఉచిత కేలండర్‌లు అందజేసిన అనంతరం సంబరాలు నిర్వహిస్తున్న దృశ్యం

బాధితుడికి పరామర్శ


ప్రజాశక్తి - జగ్గయ్యపేట : తెలంగాణ రాష్ట్రం బోనకల్ మండలం చిరునోముల గ్రామానికి చెందిన వ్యక్తి కోదాడ నుండి చిల్లకల్లు వైపు వస్తూ ఉండగా మార్గమధ్యలో అనుమంచిపల్లి వద్ద జరిగిన ప్రమాదంలో తీవ్ర గాయాలపాయలైన వ్యక్తిని స్థానికులు జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని గాయపడిన వ్యక్తిని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.



బాధితుడిని పరామర్శిస్తున్న ఎంఎల్ఎ శ్రీరాం

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సంక్రాంతి ఆటల పోటీలు

- విజేతలకు బహుమతులు అందజేత


బంటుమిల్లి మండలంలో బహుమతులు అందిస్తున్న దృశ్యం

సంక్రాంతి సందర్భంగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటీలు ఉత్సాహంగా జరిగాయి. పోటీల్లో విజేతలైన వారికి ఆయా సంఘాల నాయకులు బహుమతులు అందజేశారు. ముగ్గులు, కుర్చీలాట, పరుగుపందెం తదితర పోటీలు నిర్వహించగా చిన్నారులు, యువతీయువకులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా మూఢాచారాలు ముసుగులో కొందరు జూదక్రీడలవైపు మళ్లుతున్నారని, ఇలాంటి ఆటలు పోటీలు నిర్వహిస్తే ప్రజలు చైతన్యం కలుగుతుందని పలువురు నాయకులు పేర్కొన్నారు.

ప్రజాశక్తి-చల్లపల్లి : సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సంక్రాంతి ఆటలు పోటీలు ఉత్సాహంగా, ఉల్లాసంగా సాగాయి. మొవ్వ మండల పరిధిలోని చినముత్తేవి గ్రామ శివాలయం స్వర్గీయ ఊచా కోటేశ్వరావు, బండి కోటేశ్వరరావు, ఉగాది శేషయ్య ల స్ఫూర్తిదాయకంతో ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో 96 మంది క్రీడాకారులు పాల్గొనగా ముగ్గులు, కుర్చీలాట , పరుగుపందెం, ఆట, పాట తదితర ఐదు రకాల గేమ్స్ నిర్వహించారు. మహిళలు, చిన్నారులు, యువతీ, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పోటీలలో పాల్గొని గెలుపొంది ప్రతి ఆటకు ప్రథమ, ద్వితీయ, తతీయ మరియు కన్సోలేషన్ బహుమతులు అందించారు . గ్రామస్తులు, గ్రామ వెటర్నరీ జూనియర్ ఆఫీసర్ జి వెంకటయ్య, రావూరి రమేష్, క్రోవి కేశవ, యరా శివుడు, రావూరి రాజా , పోతుల చందు, కూనపురెడ్డి చిట్టిబాబు, యరా పట్టాభి, ఏ కే మోహన్ రావు, పి లక్ష్మణరావు, ఇషాక్, రాజులపాటి రాంబాబు పాల్గొన్నారు. ప్రజానాట్యమండలి గాయకులు పాడిన పాటలు ప్రేక్షకులను ఆలోచింపజేశాయి.

గొడవర్రులో సంక్రాంతి ఆటల పోటీలు

ప్రజాశకి-కంకిపాడు : సంక్రాంతి పండుగ సందర్భంగా కంకిపాడు మండలం గొడవర్రు గ్రామంలో ఆటల పోటీలు లెమన్ స్పూన్,కుండ కొట్టుట, మ్యూజికల్ చైర్, ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతగా రిటైర్డ్ ఉపాధ్యాయులు ఆర్ సుబ్బారావు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు పాల్గొని మాట్లాడుతూ ఈ ఆటల పోటీలు పిల్లలకు పెద్దలకు శారీరకంగా మానసికంగా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి టి నరేష్, కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి,వి మరియాదాస్, రైతు సంఘం మండల కార్యదర్శి శివశంకర్, మహిళా సంఘం నాయకులు కుమారి, సునీత, వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షుడు జోజి, రైతుసంఘం మండల నాయకులు, శ్రీహరి పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.

ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఐద్వా మచిలీపట్నం నగర కమిటి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక నారాయణపురం ముగ్గుల పోటీలు,కుర్చీల ఆటలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఐద్వా అధ్యక్ష,కార్యదర్శులు సిహెచ్ విజయలక్ష్మి , కొడాలి సుజాత, పరస లక్ష్మి ,సిహెచ్ బుల్లెమ్మ , అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఏ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

బంటుమిల్లిలో విజేతలకు బహుతులు అందజేత

ప్రజాశక్తి-బంటుమిల్లి : సంక్రాంతి సంబరాల్లో భాగంగా బంటుమిల్లి గంగానమ్మ గుడి దగ్గర మహిళా సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, ఇతర ఆటలు పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మొదట బహుమతి మోతుక్కూరి రమ్య, రెండో బహుమతి కంతేటి గీతామాధురి, మూడో బహుమతి చిటికెన అనూష గెలపొందారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సభ్యురాలు ధనశ్రీ మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న అన్యాయలను ప్రతి ఒక్కరు ఖండించాలని అన్నారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరావు మాట్లాడుతూ సంక్రాంతి సంబరాల్లో భాగంగా మూఢాచారాలు ముసుగులో ప్రజలు కొట్టుకుపోతున్నారని, ఇలాంటి ఆటలు పోటీలు నిర్వహిస్తే ప్రజలు చైతన్యం కలుగుతుందని ఆయన అన్నారు. సిఐటియు మండల కార్యదర్శి మాజేటి శివశ్రీనివాసరావు, రైతు సంఘం మండల కార్యదర్శి లంకదాసు అజయ్ గోష్, మహిళా సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు లంకదాసు సుజాత, మాజేటి పద్మ, పొదిలి వెంకన్న, బొడ్డు నాగరాజు, చొప్ప బాచి తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్‌లో ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం ముస్తాబాద్ దళితవాడలో డివైఎఫ్ఐ, మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. చిగురుపల్లి నాగరాజు, రెడ్ వాలంటీర్స్ నాగరాజు ఈ పోటీలను పర్యవేక్షించారు. మహిళలు ఉత్సాహంగా పాల్గొని రంగుల ముగ్గులు వేశారు. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. సిపిఎం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు, కైలే ఏసుదాసు, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.


గన్నవరంలో...


యనమలకుదురులో బహుమతులు అందిస్తున్న దృశ్యం



చల్లపల్లి మండలంలో పోటీలకు హాజరైన ప్రజలు

యనమలకుదురులో ఆటల పోటీలు

ప్రజాశక్తి-కంకిపాడు : పెనమలూరు మండలం యనమలకుదురు, తాడిగడప డొంక రోడ్డులోని మహాత్మా గాంధీ కాలనీలో, ఇందిరానగర్ రావి చెట్టు సెంటర్లో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, మహిళా సంఘం, ప్రజానాట్యమండలి కమిటీల ఆధ్వర్యంలో సంక్రాంతి ఆటల పోటీలు ఉత్సాహభరితంగా నిర్వహించారు. మొదట ఈ పోటీలను మహిళా సంఘం కార్యకర్త లావు అనిత జెండా ఊపి ప్రారంభించారు. ఈ పోటీలను ఎస్ఎఫ్ఐ లీడర్ పి క్రాంతి పర్యవేక్షించారు. స్లో సైకిల్, లెమన్ స్పూన్, బకెట్ బాల్, మోకులాగుడు, ముగ్గుల పోటీ, మ్యూజికల్ చైర్ తదితర పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో సిఐటియు నాయకులు షేక్ మస్తాన్వలి, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి షేక్ కాసిం, యూత్ నాయకుడు షేక్ బాబు, పల్లా చిన్న పాపారావు, బిఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఎంప్లాయ్ లావు మాధవరావు పాల్గొన్నారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రజానాట్య మండలి వారిచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఉల్లాసపరిచాయి. ఈ సభలో ప్రజలు వందలాదిగా పాల్గొన్నారు.


కంకిపాడు మండలంలో కుర్చీలాట ఆడుతున్న దృశ్యం


బందరులో విజేతలకు బహుమతులు అందిస్తున్న దృశ్యం


ఉత్సవాల్లో పాల్గొన్న ఎంఎల్ఏ వెంకట్రావు తదితరులు

ముగిసిన వెంకమ్మ జాతర ఉత్సవాలు

ప్రజాశక్తి-గన్నవరం : విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు శ్రీ వెంకమ్మ పేరంటాలు అమ్మవారి దేవస్థానంలో సంక్రాంతి పండుగ మహోత్సవాలు సందర్భంగా జరిగిన జాతర ఉత్సవాలు బుధవారంతో ముగిశాయి. గన్నవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు సతీసమేతంగా విచ్చేసి అమ్మవారి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు దేవస్థానానికి విచ్చేసిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఉత్సవ కమిటీ సభ్యులు, కూటమి నాయకులు స్వాగతం పలికారు.. అమ్మవారి దర్శనం అనంతరం ఉత్సవాలు ఏర్పాట్లు ,ఆలయం అభివద్ధి పై ఉత్సవ కమిటీ సభ్యులతో కొద్దిసేపు మాట్లాడారు . అనంతరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ప్రజలకు మంచి పరిపాలన అందించే విధంగా శక్తిని ప్రసాదించాలని అమ్మవారిని వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కూటమి నాయకులు కొల్లా ఆనంద్ నభిగాని కొండ ఉత్సవ కమిటీ సభ్యులు కళ్లేపల్లి సాయి రామరాజు క్రాంతి కుమార్, పోతన దుర్గారావు పాల్గొన్నారు.

క్రీడా పోటీల నిర్వహణ

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్ : యువతలో దాగివున్న క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించు కునేందుకు ఆటల పోటీలు ఉపయోగపడతాయని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి ఈయమని అప్పారావు అన్నారు. మంగళవారం రాత్రి, తాడేపల్లి పట్టణ పరిధిలోని ప్రకాష్‌నగర్‌లో సంక్రాంతి పండుగ సందర్భంగా యువజన సంఘం, మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటీల బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమం బి ప్రభాకర అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈమని అప్పారావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రత్యేకమైన బడ్జెట్ కేటాయించాలని అన్నారు. యువతను ప్రోత్సహించే విధంగా ప్రభుత్వమే క్రీడలు నిర్వహించి, యువత పెడదారి పట్టకుండా క్రీడా నైపుణ్యం కోసం కృషి చేయాలని అన్నారు. అంతేకాకుండా యువత దారుఢ్యానికి క్రీడలు అనేవి ఎంతో ఉపయోగమని, మంచి ఆరోగ్యాన్ని క్రీడల ద్వారా పొంద వచ్చని ఆయన అన్నారు. మంగళవారం జరిగిన ఐదు రకాల ఆటల పోటీలలో 180 మంది వివిధ రకాల క్రీడాకారులు పాల్గొన్నారు. సంక్రాంతి ఆటల పోటీలకు స్థానికుల నుండి స్థానికుల నుండి మంచి స్పందన వచ్చింది. ఈ కార్యక్రమంలో సిఐటియు తాడేపల్లి పట్టణ నాయకులు బూరుగ వెంకటేశ్వరరావు, బి నవనీతం, నీరుడు దుర్గారావు, ఎన్ వంశీ, మహేంద్ర, విజయ్, శ్యామ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

పోటీలకు విశేష స్పందన

ప్రజాశక్తి - మంగళగిరి : భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య, అఖిలభారత మహిళా సంఘం, ప్రజానాట్య మండలి, సిపిఎం 1 వ వార్డు శాఖ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు మంగళగిరి1,2 వార్డుల్లోని కొత్తపేటలో మంగళ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్స్, జూనియర్స్ విభాగంలో మ్యూజికల్ చైర్, రన్నింగ్ , లెమన్ అండ్ స్పూన్, స్లో సైక్లింగ్, డ్యాన్స్ బేబీ డ్యాన్స్ పోటీలు జరి గాయి. కార్యక్రమంలో డాక్టర్ సత్యనారాయణ, సిపిఎం మంగళగిరి పట్టణ కార్యదర్శి వివి జవహర్లాల్, సిపిఎం మంగళగిరి ఒకటో వార్డు శాఖ కార్యదర్శి కుప్పల శ్రీనివాస రావు, కే నాగేశ్వరరావు, సూపూరి వెంకటేశ్వరరావు, జగ న్నాథం, వీరబాబు, నిర్మలా కాలేజీ ప్రిన్సిపాల్ వివి ప్రసాద్, చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి వి వెంకటేశ్వరరావు, కే రమేష్, కే సాయినాథ్, టీ మనోజ్, ఏ వీరయ్య పాల్గొన్నారు.

మూడు, నాలుగు వార్డుల్లో : డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మూడు, నాలుగు వార్డుల్లో సంక్రాంతి సందర్భంగా ఆటల పోటీలు నిర్వహించారు. మహిళలకు ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్స్, తదితర ఆటల పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో విజేతలకు బహుమతులను అందజేశారు.

అభివృద్ధి పనులపై సిఎంను కలిసిన ఎంపి బాలశౌరి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : అమరావతిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు శ్రీవల్లభనేని బాలశౌరి సి ఎం చంద్రబాబు ను కలిసి సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉమ్మడి కష్ణా జిల్లా ఒక యూనిట్ గా జల జీవన్ మిషన్ పనులను చేపట్టాలని, అప్పుడే గ్రామ పంచాయతీల మీద భారం పడకుండా ఉంటుందని, నిర్వహణలో ఇబ్బందులు ఉండవని తెలిపారు. అలాగే కష్ణా డెల్టా రైతాంగానికి తాగునీరు, సాగు నీటి అవసరాల కోసం ప్రకాశం బ్యారేజి దిగువన పెనమలూరు లోని చోడవరం వద్ద ఒక బ్యారేజి, మోపిదేవి మండలంలోని బండి కోళ్ల లంక వద్ద ఒక బ్యారేజి నిర్మాణం, అలాగే ప్రకాశం బ్యారేజి ఎగువన అమరావతి మండలంలో వైకుంఠ పురం వద్ద మరొక బ్యారేజి నిర్మాణం నకు ప్రతిపాదనలు ఉన్నాయని, వాటిని ముందుకు తీసుకు వెళ్లాలని కోరారు. అదేవిధంగా కష్ణా జిల్లాలో నాబార్డ్ కింద కొన్ని బ్రిడ్జి ల నిర్మాణం కొరకు, ఎదురు మొండి బ్రిడ్జి కొరకు అదనపు నిధులు, తరకటూరు బ్రిడ్జి నిర్మాణం, తాడేపల్లి పంపుహౌస్ వద్ద బ్రిడ్జి నిర్మాణం, కంకిపాడు లోని మంతెన వద్ద బుడమేరు మేజర్ డ్రైన్ పై వంతెన నిర్మాణం, పెదపారుపూడి పామర్రు మండలాలను కలుపుతూ యలమర్రు శివారు వద్ద పుల్లేరు డ్రైన్ పై వంతెననిర్మాణం తదితరు పనుల ప్రతిపాదనలు సమర్పించారు. పై పనుల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారనీ ఎంపీ కార్యాలయం తెలిపింది.



ప్రజా సంఘాల ఆధ్వర్యాన

ఉత్సాహంగా సంక్రాంతి ఆటల పోటీలు

సంక్రాంతి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల ఉత్సాహపూరిత వాతావరణంలో ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహించారు. చిన్నవారి నుంచి పెద్దవారి వరకు యువత సైతం ఉత్సాహంగా ఆటల్లో పాల్గొన్నారు. బహుమతులందుకున్నారు. డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, మహిళా సంఘాలు, సిపిఎం, సిఐటియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పలు పోటీలు నిర్వహించారు. చిన్నపిల్లలకు రన్నింగ్, చిన్నారులకు, మహిళలకు లెమన్ స్పూన్, మ్యూజికల్ చైర్స్, కబడ్డీ తదితర పోటీలు నిర్వహించారు. విజయవాడలో డివిజన్ల వారీగా, జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లోనూ ఈ పోటీలు ఉత్సాహంగా సాగాయి.


60వ డివిజన్‌లో ఆటల పోటీలు

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని ఆయా డివిజన్లలో కోలాహలంగా సంక్రాంతి ఆటల పోటీలు జరిగాయి. డివైఎఫ్ఐ, సిఐటియు, ఐద్వా, ఎస్ఎఫ్ఐ, కెవిపిఎస్, పౌరసంక్షేమ సంఘం, పిఎన్ఎం తదితర సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వివిధ రకాల ఆటలు పోటీలను నిర్వహించారు. 13 డివిజన్ల పరిధిలోని 32 కేంద్రాల్లో 19 రకాల ఆటలు పోటీలు జరిగాయి. ఆయా సెంటర్లలో జరిగిన ఆట-పాటల్లో ఐదు వేల మందికి పైగా చిన్నారుల దగ్గర నుంచి పెద్దల వరకు పాల్గొని తిలకించి, ఆనందించి, ఆస్వాదించారు. 500లకు పైగా విజేతలకు వివిధ రకాల బహుమతులను అందజేశారు. రెండు వేల మంది క్రీడల్లో పాల్గొని వారి ప్రతిభను ప్రదర్శించారు. ముగ్గులు పోటీలు, మ్యూజికల్ చైర్స్, లెమన్ స్పూన్, తాడాట, షటిల్, సైకిల్ స్లో, కుండ కొట్టుట, బకీట్లో బాల్ తదితర ఆటలు పోటీలు జరిగాయి. నియోజక వర్గంలోని 1వ డివిజన్, 24వ డివిజన్, కస్తూర్బాయిపేట, 27వ డివిజన్ దుర్గాపురం, సింగ్‌నగర్‌లోని 57వ డివిజన్, 58, 59, 60, 61, 64 డివిజన్ల పరిధిలో క్రీడా పోటీలు జరిగాయి. యువతీ యువకులు, చిన్నారులు, పెద్దలు, మహిళలు పాల్గొని వారి వారి క్రీడా ప్రతిభను ప్రదర్శించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ, ప్రోత్సాహక బహుమతులను ముఖ్యఅతిథుల చేతుల మీదుగా విజేతలు అందుకున్నారు. బహుమతుల ప్రధానోత్సవం సందర్భంగా పిఎన్ఎం ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులు నృత్యాలు, పాటలు పడారు. ఈ సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ముగ్గులు, ఇతర క్రీడల పట్ల ఔత్సాహికులు ప్రతి డివిజన్‌లో వందల మంది పాల్గొన్నారు. సింగ్‌నగర్‌లోని 58వ డివిజన్‌తో పాటు పలు డివిజన్లలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ చిగురుపాటి బాబూరావు మాట్లాడుతూ ఐక మత్యానికి ప్రతి రూపం క్రీడలన్నారు. ఇటువంటి సాంప్రదాయ క్రీడలను ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని, వీటిని ప్రోత్సహించాల్సిన కర్తవ్యం మనందరిపై ఉందని అన్నారు. సంక్రాంతి అంటే డివైఎఫ్ఐ క్రీడలు గుర్తుకు వస్తాయని అన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పేద వర్గాల నుంచి ఎంతో మంది పిల్లలు మట్టిలో మాణిక్యంలా క్రీడల్లో రాణిస్తున్నప్పటికీ... ప్రభుత్వ పోత్సాహం సన్నగిల్లుతుందని అన్నారు. విజయవాడ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు సంపర శ్రీనివాసరావు మాట్లాడుతూ సంక్రాంతి ఆటలు నిర్వహించిన నిర్వాహుకులను అభినందించారు. ఆయా డివిజన్లలో జరిగిన ఈ కార్యక్రమాల్లో సిపిఎం సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి భూపతి రమణారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు కె.శ్రీదేవి, సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు కె దుర్గారావు, టి.ప్రవీణ్, నాయకులు నిజాముద్దీన్, ఎస్‌కె పీరు, సిహెచ్ శ్రీనివాస్, జి.ఝాన్సీ, పాల్గొన్నారు. కృష్ణలంక 22వ డివిజన్, 21, 17, 15, 9, 7, 5 డివిజన్లలో ప్రజాసంఘాలు ఆటల పోటీలను నిర్వహించాయి. మ్యూజికల్ చైర్స్, కుండకొట్టుట, చెస్, క్యారమ్స్, స్లో సైక్లింగ్, రన్నింగ్, లెమన్ స్పూన్, చిత్రలేఖనం, వ్యాసరచన, బ్రిక్స్ తదితర పోటీలు జరిగాయి. రాణిగారితోట 17, 18 డివిజన్లలో జరిగిన నాలుగు రకాల ఆటల పోటీల్లో 280 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. కృష్ణలంక 22,21 డివిజన్లలో జరిగిన ఆటల పోటీల్లో కూడా చిన్నారులు, యువకులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. 22వ డివిజన్‌లో జరిగిన కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న విజేతలకు బహుమతులను అందజేసి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా డివైఎఫ్ఐ, ఇతర ప్రజాసంఘాలు సంక్రాంతి ఆటలు పోటీలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నాయన్నారు. ఆయా డివిజన్లలో జరిగిన కార్యక్రమంలో పౌరసంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు దోనేపూడి కాశీనాథ్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.కృష్ణ, నాగేశ్వరరావు, ఐద్వా జిల్లా కార్యదర్శి కె.శ్రీదేవి, నాయకులు మాతంగి రత్నమాల, ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి కుమారస్వామి, సిఐటియు నాయకులు కోటి, రాజు, పిఎన్ఎం నాయకులు అప్పన్న, మల్లిఖార్జునరావు, కెవిపిఎస్ జిల్లా నాయకులు జి.క్రాంతి, ఐద్వా నాయకులు వై.దుర్గా, టి.రమ, డివైఎఫ్ఐ నాయకులు ఈశ్వరరెడ్డి, పౌరసంక్షేమ సంఘం నాయకులు టి.చంద్రశేఖర్, వై.కృష్ణ, ఆదాము, ధన, కోటిరెడ్డి, పౌరసంక్షేమ సంఘం నాయకులు బి.చిన్నారావు తదితరులు పాల్గొన్నారు. **వన్‌టౌన్ :** సంక్రాంతి సందర్భంగా ప్రజా సంఘాల పశ్చిమ నగర కమిటీ ఆధ్వర్యంలో విజయవాడ 43, 44, 49, 50 51 52 55 డివిజన్లో ఆటల పోటీలు నిర్వహించారు. ఐద్వా నగర అధ్యక్ష కార్యదర్శులు కె శేషుమణి, జి ఆదిలక్ష్మి, డివైఎఫ్ఐ నగర కార్యదర్శి ఎస్కే మస్తాన్, సిఐటియు నగర అధ్యక్షులు జి.వెంకట్రావు. టి విజయలక్ష్మి, విక్రం లక్ష్మి, పిరాజు, వికలాంగుల సంఘం నగర కన్వీనర్ సిహెచ్.దుర్గారావు. ఆవాజ్ నగర నాయకులు ఎస్‌డి.బాష, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి వి.సాములు. కెవిపిఎస్ నగర నాయకులు జి.బాల దుర్గారావు. ఎస్ఎఫ్ఐ నాయకులు కె.యశశ్విణి, ఎస్కే సలీం, జి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. 44వ డివిజన్ మరి చెట్టు సెంటర్లో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ సిఐటియు ఆధ్వర్యంలో ఆటలు పోటీలు నిర్వహించారు. కేబీఎన్ కాలేజీ ఫిజికల్ డైరెక్టర్ హేమ్చంద్ ఈ పోటీలను ప్రారంభించారు. 50వ డివిజన్ కార్పొరేటర్ బి.సత్యబాబు మాట్లాడుతూ పండుగలు ప్రజల మధ్య స్నేహభావాన్ని, ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. ఐద్వా నగర అధ్యక్షురాలు ఏ.శేషుమణి, సిఐటియు నగర కార్యదర్శి ఈవీ నారాయణ, స్థానిక పెయింటర్ వర్కర్స్ యూనియన్ నాయకులు శ్రీనివాస్, బ్యాంక్ అప్రాచర్ యూనియన్ నాయకులు చంటి, ఎస్ఎఫ్ఐ నాయకులు యశస్వి . తదితరులు పాల్గొన్నారు. 50 డివిజన్ గొల్లపాలెంలో సంక్రాంతి ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఉదయం బాల బాలికలకు రన్నింగ్, లెమన్, స్పూన్, స్లో సైక్లింగ్ మ్యూజికల్ చైర్ పోటీలు నిర్వహించారు. కార్పొరేటర్ బి.సత్యబాబు, కేబీఎన్ కాలేజీ ఫిజికల్ డైరెక్టర్ హేమచంద్ ఆటలు పోటీలను ప్రారంభించారు. సిఐటియు నగర కార్యదర్శి ఈవి నారాయణ, డివైఎఫ్ఐ నగర్ నాయకులు పి రాజు. సిఐటియు నాయకులు ఏ.శ్రీనివాస్, నాయకులు పి.మహేష్, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నాయకులు సిహెచ్.దుర్గారావు. జనవిజ్ఞాన వేదిక నాయకులు బి.రవి తదితరులు పాల్గొన్నారు. అనంతరం పోటీల్లో విజేతలకు సాయంత్రం బహుమతి ప్రదానోత్సవం జరిగింది. **జగ్గయ్యపేట :** ఐక్యంగా ఉండేందుకు ఈ ఆటలు దోహదం చేస్తాయని సిఐటియు జిల్లా గౌరవాధ్యక్షులు డి.వి.కృష్ణ అన్నారు. మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా, సిఐటియు, ఆవాజ్, ప్రజానాట్యమండలి సంయుక్త ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా 'సంక్రాంతి ఆటలు యువజన మైత్రికి బాటలు' అనే నినాదంతో నిర్వహించారు. గ్రామస్థాయి ఆటల పోటీల్లో క్రికెట్, కబాడ్డి, షటిల్, క్యారమ్స్, చెస్, వ్యాసరచన, మోకు లాగుట, ముగ్గులు, సైకిల్ స్లో తదితర పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రదానం ఎస్.ప్రణయ్ తేజ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డివి కృష్ణ, ఇతర ప్రజాసంఘాల నాయకులు, చిల్లకల్లు ఏఎస్ఐ హనుమయ్య చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం డివి కృష్ణ మాట్లాడుతూ గ్రామంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గత 40 సంవత్సరాలుగా ఇటువంటి ఆటలు నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. ఇటువంటి ఆటల వలన గ్రామంలో ఎటువంటి సమస్య వచ్చిన ఆ సమస్యను పరిష్కరించేందుకు వీలవుతుందని దానికి ఉదాహరణ గ్రీన్ టెక్ ఫ్యాక్టరీ అన్నారు. మూడు సంవత్సరాలుగా ప్రజాసంఘాలు, అన్ని పార్టీలు, అన్ని కులాలు, అన్ని మతాలు ఐక్యతతో ఉండి ఎంతో పోరాటం చేసి కోవిడ్‌లో సైతం వందలాదిమంది జగ్గయ్యపేట పట్టణంలో తహశీల్దార్ కార్యాలయం ముట్టడి చేయడం గొప్ప విషయమని ఆ పోరాటంతోనే గ్రీన్ టెక్ ఫ్యాక్టరీ తొలగించడం జరిగిందని అన్నారు. ఈ గ్రామం మత సామరస్యానికి నిలయంగా ఉందన్నారు. నేడు సంక్రాంతి పండుగ సందర్భంగా అన్ని ప్రాంతాల్లో కోడిపందాల నిర్వహిస్తున్నారని కొన్ని కోట్ల రూపాయలు చేతులు మారాయని, హైకోర్టు ఆదేశాలను సైతం లెక్కచేయకుండా కోడిపందాలు నిర్వహించటం దారుణమని అన్నారు. కోడిపందాలు వేసేందుకు ఎవరు అనుమతులు ఇచ్చారని ప్రశ్నించారు. ప్రభుత్వాలు మారిన ఇటువంటి సంస్కృతి మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. షేర్ మహమ్మద్ పేట గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 147 మంది మహిళలు ముగ్గులు పోటీల్లో పాల్గొన్నారు. వీరిలో మొదటి బహుమతి ఐ.శ్రీదేవి, రెండో బహుమతి గంజి దివ్య, మూడో బహుమతి దేవరశెట్టి మధు శ్రీ గెలుచుకున్నారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్క మహిళకు కన్సొలేషన్ బహుమతులను బుధవారం రాత్రి ప్రజాసంఘాల నాయకుల చేతుల మీదగా అందజేశారు. ధర్మవరప్పాడు తండా గ్రామంలో సంక్రాంతి ఆటల పోటీల్లో భాగంగా కబడ్డీ, ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలకు జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ముఖ్య అతిథులుగా పాల్గొని పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మవరపాడు తండా గ్రామ సర్పంచ్ మనీ హుస్సేన్, వైస్ చైర్మన్ సీతారామయ్య, రామకో సిమెంట్ హెచ్‌ఆర్ డిపార్ట్మెంట్ సాయి, పాల్గొన్నారు. జనసేన జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను సతీమణి సామినేని విమలభాను ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా విమలభాను ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గులు పోటీలు ఘనంగా నిర్వహించారు. అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతులను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమల భాను బహుమతులను అందజేశారు. **వత్సవాయి :** ఐద్వా, ఎస్ఎఫ్ఐ, సిఐటియు, డివైఎఫ్ఐ సంఘాలు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఎఎస్ఐ రమేష్ బాబుమాట్లాడుతూ నిజమైన సంక్రాంతి అంటే ఆటల పోటీలేనని చెడు అలవాట్లకు వ్యసనాలకు గురికాకుండా యువత అంతా మంచి మార్గంలో ముందుకు నడవాలని సూచించారు. రైతు సంఘం నాయకులు చిరుమామిళ్ల హనుమంతరావు మాట్లాడారు. సిఐటియు మండల కార్యదర్శి బి.రాము ఐద్వా నాయకులు జి.పద్మ, ఓ.పద్మ, కె.వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు. మహిళా సంఘం, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, రైతు సంఘాల ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీల్లో మొదటి, రెండో, మూడో బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు టి.నిర్మల, ఎం.విజయలక్ష్మి పాల్గొన్నారు. **తిరువూరు :** తిరువూరు సుందరయ్య కాలనీలో సిపిఎం, మహిళా సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ముగ్గులు పోటీలు, లెమన్ అండ్ స్పూన్, స్కిపింగ్, సైకిల్ స్లో, మోకులాకుట తదితర పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.సిహెచ్.శ్రీనివాస్, మేకల నాగేంద్ర ప్రసాద్ మాట్లాడారు. సిపిఎం సుందరయ్య కాలనీ శాఖా కార్యదర్శి ఎం.చింతయ్య, కె.వి.రత్నం, పట్టణ కమిటీ సభ్యులు పి.శ్రీ నివా సరావు, సిహెచ్.సత్యరాయణ, మహిళా సంఘం నాయకులు పాల్గొన్నారు. తిరువూరు మండలం రోలు పడి శివారు సూరవరం గ్రామంలో సంక్రాంతి పండుగ రోజున సిపిఎం ఆధ్వర్యంలో వివిధ రకాల పోటీలు జరిగాయి. మ్యూజికల్ చైర్స్, మోకు లాగుట, కబడ్డీ, లెమన్ అండ్ స్పూన్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. సిపిఎం మండల కార్యదర్శి రాచబంటి నరసింహారావు, మాజీ కార్యదర్శి సాంబారు వెంకటేశ్వర్లు, సిపిఎం సూరవరం శాఖ కార్యదర్శి నామ శ్రీమన్నారాయణ, సభ్యులు కోమటి రామయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు. **నందిగామ :** నందిగామ మండలం, మునగచర్ల గ్రామంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు, ఆటల పోటీలు ప్రజలను ఆకట్టుకున్నాయి. పిల్లలతో నృత్యాలు మునగచర్ల గ్రామంలో నూతన శోభ సంతరించుకుంది. ముఖ్యఅతిథిగా నందిగామ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వై.వి.ఎల్.నాయుడు చేతుల మీదుగా విజేతలకు బహుమతులు బహూకరించారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వై.వి.ఎల్.నాయుడుకు సెల్వాతో కమిటీ చేతుల మీదుగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పంగులూరి నరసింహయ్య, సీనియర్ నాయకుడు కొల్లూరు నాగేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు అశోక్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


వన్‌టౌన్‌లో చిన్నారులకు ఆటల పోటీలు


వన్‌టౌన్‌లో విజేతలకు బహుమతులిస్తున్న బి.సత్యబాబు


జగ్గయ్యపేటలో విజేతలకు బహుమతులిస్తున్న విమలాభాను


విజయవాడ 60వ డివిజన్‌లో లెమన్ స్పూన్ ఆడుతున్న మహిళలు


తిరువూరులో విజేతలకు బహుమతులందజేస్తున్న దృశ్యం


వత్సయవాయిలో బహుమతులు అందజేస్తున్న దృశ్యం